సంచార జాతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి

➤ మిగతా 3వ పేజిలో..

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


'శ్రీనరసింహ' నామం లిఖించిన 1116 బియ్యపు గింజలు ధర్మపురి కల్యాణంలో సమర్పణ 2


సూర్యాపేట | సోమవారం | 09-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 196 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అసలు జర్నలిస్టులు ఎవరో

# మీరే తేల్చండి

- ఎవరుపడితే వారు జర్నలిస్ట్ అవతారం
- ఏదిపడితే అది యూట్యూబుల్లో ప్రచారం
- పార్టీ బాకా పత్రికల జర్నలిస్టుల గురించి ఆలోచించాలి
- జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత
- రవీంద్ర భారతి కార్యక్రమంలో పెత్త ఎత్తున జర్నలిస్టుల హాజరు



హైదరాబాద్,సెప్టెంబర్8 ( నిజం చెపుతాం న్యూస్ )

ఎవరుపడితే వారు జర్నలిస్టులుగా అవతారమెత్తి, జర్నలిస్ట్ వృత్తికే కళంకంగా మారారని, అంటి వారిని దూరం పెట్టాల్సిన బాద్యత అసలు జర్నలిస్టులపైన ఉందని సిఎం రేవంతం రెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు, వారి ప్రయోజనాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఎవరు జర్నలిస్టులో తెలియని పరిస్థితి ఇప్పుడు దాపురించిందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అధికారిక పత్రాలను ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అధికారికంగా పట్టా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహారించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పోగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్ట్‌లకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహాలు అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందలమంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ ప్రభుత్వంలో త్వరగా పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాల స్వాధీన పత్రం అందచేస్తున్నామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని తేల్చిచెప్పారు. వృత్తి పరమైన గౌరవాన్ని జర్నలిస్టులు పెంచుకోవాలని సూచించారు. ఇప్పటి రాజకీయాలపై సరైన అభిప్రాయం ప్రజల్లో లేదని అన్నారు.

రాజకీయాలు, రాజకీయ నాయకులు అన్న ప్రజల్లో చిన్నచూపు ఉందని తెలిపారు. కేవలం కుటుంబ సభ్యుల కోసం పని చేస్తారనే అపవాదు ప్రజల్లో ఉందని విమర్శించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు లోపలికి వెళ్లే అవకాశం లేదని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయంలోకి వెళ్లే అంశం దేవుడేరుగు అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సిద్ధాంత పరమైన అంశాల కోసం మాత్రమే అప్పట్లో రాజకీయ పార్టీలు, పత్రికలు పెట్టుకున్నాయని గుర్తుచేశారు. దీనికి నిదర్శనం కమ్యూనిస్టు పార్టీలని తెలిపారు. గత ప్రభుత్వంలో సెక్రటేరియట్‌కు ప్రజా ప్రతినిధులు కూడా వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు జర్నలిస్ట్‌లు సైతం సచివాలయంలోకి వెళ్లవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొంతమంది జర్నలిస్ట్‌లు సెక్రటేరియట్‌లో అనవసర రాద్దాంతం సృష్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి జర్నలిస్ట్‌లకు విలువ లేదని స్పష్టం చేశారు. ఎవరిని చూసిన తాము యూట్యూబ్ జర్నలిస్టులమని అంటున్నారని... కొందరు ఇంకేదో జర్నలిస్టులమని చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సింది మీరేనని అన్నారు. అసలుసిసలు జర్నలిస్టులు ఎవరన్నది మీరే తేల్చండి అని అన్నారు.



## సురేందర్ రెడ్డిది

# ముమ్మాటికీ ఆత్మహత్యే

- రుణమాఫీ కాకపోవడం వల్లనే బలవన్మరణం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్,సెప్టెంబర్8(( నిజం చెపుతాం న్యూస్ )

మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకున్న సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్న వంచన, దుర్మార్గ పద్ధతులపై, అన్నదాతల పట్ల ఆవేదనతో మాట్లాడుతున్నాను. నిన్న రైతు సురేందర్ రెడ్డి రుణమాఫీ జరగలేదని ఆత్మహత్య చేసుకున్నారు. మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు చెట్టుకు ఉరేసుకున్నాడు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలిట యమపాశంగా మారింది. దానికి సాక్ష్యం సురేంద్ రెడ్డి ఆత్మహత్య. ఆయన తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాశారు. బ్యాంక్ పాస్ బుక్ మీదనే సూసైడ్ నోట్ రాశారు. నా చావుకు కారణం క్రాప్ లోన్ మాఫీ కాకపోవడం. నా చావుకు కారణం క్రాప్ లోన్ చిచ్చు. సురేందర్ రెడ్డితో పాటు ఆయన తల్లి.. ఇద్దరు ఒకే రేషన్ కార్డులో ఉండడం వల్ల రుణమాఫీ కావడం లేదు. ఇద్దరికి క్రాప్ లోన్ ఉంది. రేషన్ కార్డు ఒకటే ఉండడంతో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని అన్నారు. దాంతో తీవ్ర కలత చెంది సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని హరీశ్‌రావు తెలిపారు. ఈ సూసైడ్ నోట్ సాక్షిగా రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. పంద్రాగస్టు నాడు రుణమాఫీ అయిపోయిందని చెప్పావు..? అయిపోతే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. మీరే చెప్పారు కదా రేషన్ కార్డుతో లింక్ లేదని. రుణమాఫీ గైడ్ లైన్స్ వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రెస్ మీట్ పెడితే.. రేషన్ కార్డుతో లింక్ లేదని కొద్ది గంటలకు చెప్పారు. కానీ లింక్ ఉన్నది.. కాబట్టే బ్యాంక్ మేనేజర్లు రేషన్ కార్డు ప్రకారం రుణమాఫీ చేశారు. అందుకే సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని స్పష్టమవుతుంది. రుణమాఫీ లబ్దిదారులను ఆంక్షల పేరుతో వేధిస్తున్నవ్. నీవు పన్నిన పన్నాగం రైతుల మెడకు ఉరి తాడైందని మండిపడ్డారు. ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బ్జడెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

# తెలంగాణ సాయుధ పోరాటం వక్రీకరణ

- బిజెపి తీరును పరోక్షంగా తప్పపట్టిన సురవరం



హైదరాబాద్,సెప్టెంబర్8( నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని సిపిఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. దీనిని కొందరు వక్రీకరించి మాట్లాడుతున్నారని అన్నారు. నేడు ఈ చరిత్రకు సంబంధంలేని మతోన్మాద శక్తులు వాస్తవికతను వక్రీకరిస్తూ హిందు, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. మత చాందసవాదులు కుట్రలను వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి తెలంగాణను లౌకిక ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాషలు ముద్రించి ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట సేనాని కామ్రేడ్ రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశముఖ్ లకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు అద్దుతున్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది. వేల ఎకరాల భూములు ఆక్రమణకు గుర య్యాయి. మహిళలపై అఘాయిత్యాలు జరిగేవి మాట వినకపోతే క్రూరమైన శిక్షలు విధించేవారు. ఈ కష్టాల కడలి నుంచి బయటపడాలని ఆలోచిస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ ఉద్యమం ప్రారంభ మైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి, భూస్వామ్య వ్యతి రేక పోరాటాన్ని నిర్మించింది. రైతుల పంటలను భూస్వాములు లాక్కుంటున్న తరుణంలో ప్రజలు తిరగబడ్డారు. చేతికి దొరికిన ఆయుధంతో దొరల గూండాలను తరిమి కొట్టారు. అనంతరం 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ప్రజలు బందూకులు చేతబట్టి దొరలను గడగడలాడించారు.బీజేపీ మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి.

## ముంపు బాధితులకు

# ఆహారం, మంచినీరు సరఫరా

- 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా
- విమర్శలు చేయడమే వైకాపా నేతల పని
- మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత



విజయవాడ,సెప్టెంబర్8 నిజం చెపుతాం న్యూస్ )

వరద ముంపు బాధితులకు ఆహారం, మంచినీరు సరఫరా చేస్తున్నామని.. విజయవాడలో ఇంకా కొన్ని చోట్ల నీరు నిల్వ ఉందని ఏపీ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఉదయం అల్పాహారం, మంచినీరు, పాల ప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. విజయవాడలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా నేతలపై విమర్శలు గుప్పించారు. ముంపు కాలనీల్లో తమ ప్రభుత్వం చేస్తున్న సాయంపై ఆరోపణలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. విజయవాడలోని ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా చేస్తున్నాం. ఆ వాహనాలు వందల ట్రిప్పులు తిరుగు తున్నాయి. ఉదయం అల్పాహారం, మంచినీరు, పాల ప్యాకెట్లు సరఫరా చేశాం. ఇప్పటి వరకు 27వేలకుపైగా ఇళ్లలో బురదను అధికారులు తొలగించారు. డ్రోన్లతో ఆహారం సరఫరాతోపాటు క్లోరినేషన్ చేపట్టాం. కేవలం డ్రోన్లతోనే లక్షకుపైగా ఆహార పొట్లాలను పంపించాం. సీఎం చంద్రబాబు పండగ కూడా జరుపుకోకుండా శ్రమిస్తున్నారు. అయినా ప్రతిపక్ష నేతలకు ఇవేవీ కనిపించడం లేదు. కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మూడు రోజుల పాటు బుడమేరు వద్దే కూర్చున్నారు. నిద్రాహారాలు లేకుండా గండ్లను పూడ్చివేయించారు. వైకాపా అధినేత వైఎస్ జగన్ మాత్రం పేటీఎం బ్యాచ్‌ను దింపి విషప్రచారం చేయిస్తున్నారు. జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వలేదు. బెంగళూరులో కూర్చుని పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజీలోకి కొట్టుకొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయి. ఇక సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా.. వినాయక మండపాలకు ఎలాంటి చలాన్లు విధించలేదు. మండపాలకు డబ్బులు వసూలు చేసే జీవోను జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందే. సీఎం చంద్రబాబుకు విషయం తెలియగానే రూపాయి కూడా వసూలు చేయొద్దన్నారని అనిత వెల్లడించారు.

# వరదల నుంచి కోలుకుంటున్న ప్రజలు

- వరదబాధితులకు భారీగా కాంగ్రెస్ సాయం
- రెండునెలల జీతం విరాళంగా ఇవ్వాలని ప్రజాప్రతినిధుల నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్8నిజం చెపుతాం న్యూస్ )

ఖమ్మంలో మున్నేరు విలయంతో ఎటుచూసినా విషాద గాథలే..! ఏ వీధిలో తిరగాలన్నా అంతా బురదే..! ఏ ఇంట్లో చూసినా మట్టికొట్టుకున్న వస్తువులు, దుస్తులే..! కొందరికి ఇవీ లేవు. ఆయా ప్రాంతాల్లో ఏ ఇల్లాలిని కదిలించినా కన్నీరే. మున్నేరు ఉగ్రరూపం దాల్చి 36 అడుగుల మేర ప్రవహించడంతో నది తీరాన ఉన్న ప్రాంతాల్లో వేల ఆవాసాలు నీట మునిగాయి. ఇలా ఒకటా రెండా ఎటు చూసినా హృదయాలను కదిలించే దృశ్యాలే!. ఇప్పుడిప్పుడే అటు మున్నేరు కాస్త శాంతించగా.. ఇటు ఖమ్మం నగర వాసులు కాస్త ఊపిరిపీల్చుకుంటున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతోమంది సినీ, రాజకీయ ప్రముఖులు ముందుకొచ్చారు. సామాన్య ప్రజలు మొదలుకుని సెలబ్రిటీలు, పలు రంగాల పెద్దలు ముందుకొచ్చి తమకు తోచినంత విరాళంగా ప్రకటించారు. వారు ప్రకటించిన సొమ్ము అంతా చెక్కులు, నేరుగా నగదు, ఆన్‌లైన్ రూపంలో ఇప్పటికే సీఎం సీఎం సహాయ నిధికి అందజేశారు. ఇక 'మేము సైతం' అంటూ తెలంగాణాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చి కొండంత సాయం చేసింది. భారీ వర్షాలతో అతలాకుతలమైన ఖమ్మంను ఆదుకోవడానికి కాంగ్రెస్ కొండంత సాయం చేసింది. వరద బాధితుల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధితుల కోసం రెండు నెలల జీతాన్ని ఇవ్వాలని ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తమ రెండు నెలల జీతాన్ని సీఎం సహాయనిధికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు కూడా ఉన్నారు. వీరంతా తమ రెండు నెలల జీతాన్ని సీఎం సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. వీరితో పాటు ప్రభుత్వ సలహాదారులు సైతం తమ రెండు నెలలు జీతం ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించారు.

# మత సామరస్యాన్ని చాటిన బీ.ఆర్.ఎస్ ముస్లిం నాయకుడు రఫీ భాయ్

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

బీ.ఆర్.ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీకి చెందిన ముస్లిం మైనారిటీ నాయకుడు రఫీ భాయ్, మత సామరస్యాన్ని చాటుతూ, దామరచర్ల మండలంలో జరిగిన గణేష్ ఉత్సవాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన, దామరచర్ల గ్రామంలోని పీర్ల చావిడి ఏరియాలో ఫ్రెండ్స్ యూత్ కమిటీకి 7 అడుగుల వినాయక విగ్రహాన్ని దాదాపు ?12,000 విలువతో అందజేసి, దాతగా నిలిచారు.ఈ సందర్భంలో రఫీ భాయ్ గారు అనేక యూత్ కమిటీలకు విభిన్న మాతాలకు చెందిన గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఎర్రణాం కాలనీలో గణేష్ యూత్ వారికి ?10,000, ముత్యాలమ్మ కాలనీ యూత్ వారికి ?6,000, వడ్డెర కాలనీ యూత్ వారికి ?5,000, ఎస్ సి కాలనీ యూత్ వారికి లైటింగ్ కోసం ?5,000, న్యూ సిద్ధార్థ యూత్ కాలనీకి ?3,000, అంబేద్కర్ యూత్ వారికి ?3,000, జై గణేష్ యూత్ వారికి ?3,000, మరియు జల్సా యూత్ కమిటీకి ?3,000 విరాళాలను ప్రకటించారు.మొత్తం మీద, రఫీ భాయ్ దాదాపు ?50,000 విలువైన విరాళాలను అందజేసి, హిందూ ముస్లిం మైత్రిని బలపరచారు. ఈ క్రమంలో రఫీ భాయ్ గారిని శనివారం నాడు ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ మరియు గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు. రఫీ భాయ్ మాట్లాడుతూ, "కులమత భేదాలు లేకుండా మానవులంతా ఒక్కటే. హిందూ ముస్లిం భాయి భాయి అని నినదిస్తూ, ప్రతి ఒక్కరూ గణేష్ ఉత్సవాలను సంతోష వాతావరణంలో జరుపుకోవాలి"



అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల గ్రామ పెద్దలు మరియు అనిపి రెడ్డి లచ్చి రెడ్డి, నరి, శ్రీను, మహేష్, వినోద్, తేజ, గోపి సాయి, సంతు, నవీన్, నాని, సాయి, శరత్, ఇంతియాజ్, వంశీ, బాబి, రఫీ, జానీ, ప్రసాద్, అంబటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ రమేష్ బాబు చిత్రపటానికి ఘన నివాళులు- నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలో గల కేశవనగర్ కు చెందిన నిమ్మగడ్డ రమేష్ బాబు ఇటీవలే ఆకాల మరణం పొందినారు.. ఈ రోజు వారి చిన్నకర్మ కేశవనగర్ నందు వారి స్వగృహములో జరిగినది ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బారెడ్డి అశోక్ రెడ్డి, ఆకుమర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఆకుమర్తి గణేష్, నాయకులు గౌతం, ప్రీతం, వీరయ్య, రాజు, గడగొజు ఏడుకొండలు మరియు నిమ్మగడ్డ రమేష్ బాబు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## బీసీలకు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు హర్షం.......లింగం గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు టీపీసీసీ అధ్యక్ష పదవి మహేష్ కుమార్ గౌడ్ కు ఇచ్చినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద స్వీట్స్ పంపిణీ చేసే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎన్ ఎస్ యు ఐ తో రాజకీయ ప్రయాణం ప్రారంభించి విద్యార్థి యువజన సమస్యలపై అనేక పోరాటాలు చేసిన మహేష్ కుమార్ గౌడ్ ఆ తర్వాత 90వ దశకంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారని అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని అన్నారు. ఇదే మాదరిగా కాంగ్రెస్ పార్టీ అన్ని ప్రభుత్వ పదవుల్లో సామాజిక న్యాయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వనర్ వీరబోన లింగయ్య యాదవ్, కొమ్మన బోయిన సైదులు నిద్ర సంపత్ పేర్ల బాలు అశోక్ భాను సాయి కృష్ణప్రసాద్

## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం -నల్లమోతు భాస్కర్ రావు




మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ నియోజక వర్గ పరధిలో అడవిదేవుల పల్లి మండలం మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి భర్త కొర్ర కృష్ణకాంత్ ప్రభుత్వ గణిత ఉపాధ్యాయుడిగా మిర్యాల గూడ పట్టణము ప్రభుత్వ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్నారు... ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్న దానికి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి రవీంద్రభారతి ఆడిటోరియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.. ఈ సందర్భంగా ఈ రోజు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హౌసింగ్ బోర్డు లోని వారి స్వగృహమునకు వెళ్ళి మంచి మెలకువలతో విద్యనందిస్తున్నందుకు, వారి విశిష్ట సేవలకు గుర్తింపుకు ఫలితంగా అవార్డు పొందిన%శీ%దుకు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియయజేశారు

కార్యక్రమములో గంటా శ్రావణ్ రెడ్డి, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సక్రాం నాయక్, గవర్నమెంట్ టీచర్ సైలాబ్ నాయక్, శ్రీను నాయక్, వాల్య నాయక్, వెంకన్న మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## ఐ.ఐ.హెచ్.టి లో సీటు సాధించిన టంగుటూరు విద్యార్థి



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన చింతకింది వినయ్ కి హైదరాబాద్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్

అఫ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ (ఐ.ఐ.హెచ్.టి) లో సీటు సాధించారు. (ఐ.ఐ.హెచ్.టి) దేశంలోనీ వారణాసి,సేలం గుహటి, జోద్ పూర్ భార్గర్హ్, శాంతిపూర్, వేంకటగిరి,గడగ్ చంప్హా మరియు కన్నూర్ లలో మాత్రమే యూనివర్సిటీలు ఉన్నాయి. ఈ సంవత్సరమే హైదరాబాద్ లో ఐ.ఐ.హెచ్.టి ప్రారంభ బ్యాచ్ లో 60 సీట్లు మాత్రమే ఉన్నాయి.దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం జరగుతుంది.దీనిలో సీటు రావడం చాలా అదృష్టంగా భవిస్తున్నానని చింతకింది వినయ్ తెలిపారు.

# శ్రీనరసింహ' నామం లిఖించిన 1116 బియ్యపు గింజలు ధర్మపురి కల్యాణంలో సమర్పణ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రసిద్ధ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం, నవ నరసింహ క్షేత్రాలలో ప్రముఖంగా నిలిచిన ఈ పవిత్ర స్థలంలో జరిగిన కల్యాణ తలంబ్రాలాపై మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుంటూరు గేయవర్షిణి చేసిన ఆచరణ ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. ఆమె 11, 116 బియ్యపు గింజలపై 'శ్రీ నరసింహ' నామాన్ని లిఖించింది. ఈ రోజు 8వ తారీకున స్వాతి నక్షత్రం మరియు ఋషి పంచమి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం లో వీటిని ప్రధాన అర్చకులకు సమర్పించడానికి గేయవర్షిణి 11 రోజులపాటు దీక్ష తీసుకుంది.

గేయవర్షిణి, మిర్యాలగూడకు చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి గుంటూరు శ్రీనివాసు శ్రీలక్ష్మి ల కుమార్తె. ఆమె ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఉపవాసం పాటిస్తూ, మౌనంగా ఉంటూ ప్రతీ బియ్యపు గింజపై 'శ్రీ నరసింహ' నామాన్ని లిఖించడం ప్రారంభించింది. దీని వెంట 9 బియ్యపు గింజలపై నరసింహ స్వామి మంత్రం కూడా లిఖించింది.

ధర్మపురి దేవస్థానం %జూ% శ్రీనివాసు గారి మరియు ప్రధాన అర్చకుల అనుమతితో, ఉదయం ఆరు గంటల నుండి పది గంటల వరకు 1116 బియ్యపు గింజలపై శ్రీ నరసింహ నామాన్ని లిఖించి, స్వామి వారి కల్యాణంలో ప్రధాన అర్చకులకు అందజేసింది. గేయవర్షిణి చేసిన ఈ మహత్తర కార్యం భక్తుల మధ్య విస్తృతంగా ప్రశంసలు పొందింది.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణ జ్యూయెలరీ షాప్ వద్ద వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని,భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొందని వ్యాయామ ఉపాధ్యాయులు పూసలోజు కృష్ణ తెలిపారు.నవరాత్రి ఉత్సవాలలో దైవభక్తి తో పాటలు ఏర్పాటు చేయాలి.డిజెలతో భక్తి ని చెడగొడుతున్నారు.వినాయకుని పూజించే వారందరికీ కోరిన కోరికలు ఆ గణనాధుడు తీరుస్తారన్నారు.విద్యారంగంలో చదువు తో పాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పటేల్ వంశీ రెడ్డి,బ్రమనాత్, నరేందర్,శ్రీనాద్,నాగరాజు,విప్లవ్ మదు,చింతకింది కృష్ణ,గంగదారి శ్రావణ్ కుమార్,సతీష్,నరేష్,లాలు నాయక్,ఆనంద్,శివ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో ఉద్యమకారుడు మృతి

వలిగొండ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని, జైలు జీవితాన్ని గడిపిన నకిరేకల్ ముద్దుబిడ్డ మలిదశ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి ఆదివారం పాముకాటుతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లింగారెడ్డి తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు గడిపిన ఆ జ్ఞాపకాలు మరచిపోలేనివని బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు న్యాయం జరుగుతున్నదన్న తరుణంలో లింగారెడ్డి మృతి చెందడం ఉద్యమకారులకు తీరని లోటని ఆయన అన్నారు.

## యాదాద్రిలో శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 8 (నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయాన్నే స్వయంభులకు అభిషేకాలు, శతకటాభిషేకం నిర్వహించారు.ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ప్రధానార్చకులు నల్లన్ తీగలు లక్ష్మీనరసింహచార్యులు ఇతర అర్చకులు అధికారులు పాల్గొన్నారు. వేకువజామున వేలాదిమంది భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన బొడిగె నరసింహ



వలిగొండ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బొడిగె నరసింహ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. "ఫిజికల్ స్పెక్ట్రోస్కోపిక్ ఆప్టికల్ (ఈ పి ఆర్, ఎఫ్ టి ఐ అండ్ రామన్) క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండియావ్ డోపుడ్ ఆల్కలైన్ ఎర్త్ ఆక్సైడ్ బారేట్ గ్లాసెస్" అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి రామదేవుడు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిశారు. వలిగొండ మండలంలో భౌతిక శాస్త్రం విభాగంలో డాక్టరేట్ సాధించిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందారు. నరసింహ డాక్టరేట్ సాధించిన విషయం తెలుసుకున్న దాసిరెడ్డిగూడెం గ్రామస్తులు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. ఇతని విద్యాభ్యాసం ఇంటర్ వరకు ప్రగతి విద్యాసంస్థ వలిగొండలో, డిగ్రీ శ్రీ సాయి కృప కాలేజీ భువనగిరిలో, పీజీ, పి హెచ్ డి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసి ప్రస్తుతం ఆయన కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్ గా రాజేంద్రనగర్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.

## జర్నలిస్ట్ గంగదారి శ్రావణ్ కుమార్ కు సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

జర్నలిస్టు డే పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వై.ఎస్.ఎన్ గార్డెన్స్ లో ఆదివారం నాడు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా కొన్ని కొన్ని సంవత్సరాలుగా జర్నలిజానికి సేవలు అందిస్తూ ఆలేరులో ఉండే ప్రధాన సమస్య అయిన ఆలేరు రెవెన్యూ డివిజన్ మరియు అండర్ ప్రోస్ బ్రిడ్జి వంటి ఎన్నో ప్రధాన సమస్యలపై వార్తలని రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న జర్నలిస్ట్ గంగదారి శ్రావణ్ కుమార్ ను అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేసిన అనేక పోరాటాలను తమ కలం ద్వారా పత్రికలో ప్రచురించిన గంగదారి శ్రావణ్ కుమార్ ను ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మున్ముందు కూడా ఇదే దారిలో అనేక వార్తలను వెలుగులోకి తీసుకురావాలని శ్రావణ్ ను కోరారు.

## జేరిపోతుల పరుశురాం మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న..ఇంజ మహేష్



రాజాపేట, సెప్టెంబర్8(నిజంచెపుతాం) కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురాం మాతృమూర్తి దశదినకర్మ ఆదివారం వెల్మజాల గ్రామంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ ఇంజ మహేష్ పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య, ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న,కోయ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10,11 తేదీలలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ యాత్రను విజవంతం చేయండి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08(నిజం చెపుతాం)

బునాదిగాని కాలువను అడ్డ గూడూరు మండలం ధర్మారం వరకు పూర్తి చేయాలని,మూసీ విషపు నీళ్లకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ఈ నెల 10,11 తేదీలలో అడ్డగూడూరు మండలం నుండి భువనగిరి కలెక్టరేట్ వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ యాత్రలో రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఏడు,ఎనిమిది మండలాల్లోని రైతాంగము, వృత్తిదారులు,ప్రజలు మూసీ జల కాలుష్యంతో అల్లాడుతున్నారని,అనేక రకాలైన బాధలు అనుభవిస్తున్నారని అన్నారు.పాలకులు ఎవరు మారినా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.మూసీ ప్రాంతం మొత్తం పెట్టుబడిదారులకు సంబంధించిన పరిశ్రమల నుండి వస్తున్న విషపు నీరుతో మూసీ నది మురికి కూపంగా మారిందని అన్నారు. 2006 లో బునాదిగాని కాలువకు శంకుస్థాపన చేస్తే 18 సంవత్సరాల గడిచిన పూర్తి స్థాయిలో నేటికీ పూర్తి కాలేదని కేవలం 34 కిలోమీటర్లు పూర్తి చేశారని మిగతా 64.64 కిలోమీటర్లు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా మూసీ జల కాలుష్యాన్ని నివారించాలని,మూసీ ప్రాంత ప్రజల బతుకుల బాగుకోసం,పండించే పంట,చాపలు,పాలు, కల్లు, కూరగాయలు విషతుల్యం కాకుండ ఉండడానికి మంచినీళ్ల కోసం గోదావరి,కృష్ణ జలాల సాధన కోసం, పెండింగ్ కాలువల పూర్తి కోసం అడ్డ గూడూరు, మోత్కూరు,ఆత్మకూరు, మోటకొండూరు, వలిగొండ,భువనగిరి మండలాల మీదుగా 11 తేదీన బీబీనగర్ మండల కేంద్రానికి ఉదయం 11 గంటలకు మోటార్ సైకిల్ యాత్ర చేరుకొని సభా కార్యక్రమాన్ని నిర్వహించన అనంతరం భువనగిరి పట్టణ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, సందెల రాజేష్,మండల కమిటీ సభ్యులు బాలబోయిన జంగయ్య, బందారు శ్రావణ్, యాదమ్మ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు లో జర్నలిస్టులకు సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

జర్నలిస్టు డే సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు జర్నలిస్టులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమానికి ఇప్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందు ఆలేరు లో సీనియర్ జర్నలిస్టు కర్రె రాములుకు,ఇటీవల మరణించిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణరెడ్డి కి,ఎంతో బీభత్సంలో ప్రాణాలు కోల్పోయిన వారికి,బూటకపు ఎన్ కౌంటర్ లో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా జోహార్లు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం లు మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడం,అట్టడుగున పడి వున్న ప్రజా సమస్యలను వెలికితీయడం,సమస్యలన పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకపోవటం జర్నలిస్టుల విధి అని,ఆ కర్తవ్యాన్ని మరింత దృఢంగా ముందుకు తీసుకు పోవాలని కోరారు.ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఎన్నో విధాలుగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేస్తున్నప్పటికీ,ప్రజలు పోరాడుతున్నప్పటికీ మొన్నటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని,అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మోసం చేసిందని,ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాటలతో కాలయాపన చేస్తున్నాడని అన్నారు.ఇప్పటికైనా ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని,ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందని,బ్రిడ్జిని వెంటనే నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కో కన్వీనర్లు మొరిగాడి చంద్రశేఖర్ చెక్కా వెంకటేష్,పద్మ సుదర్శన్,కిమిడి ఉప్పలయ్య కామిటికారి అశోక్ పద్మ సుదర్శన్ సముద్రాల సత్యం వంగపల్లి అంజయ్య స్వామి, బాంబే రవి ఎండి సలీం, తుంగ కుమార్, సౌడబోయిన కనకయ్య ఇక్కిరి సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంచార జాతులను ప్రభుత్వం ఆదుకోవాలి


**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి**



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 08(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనుకబడి తరగతులను ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...78 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయి, అంటే కేవలం సంచారజాతులే అని ఆయన అన్నారు. వారికి ప్రజాస్వామ్యంలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ పాలకులు కేవలం ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని వారి యొక్క బతుకులను మార్చే ప్రభుత్వాలు కనబడడం లేదని అన్నారు. ఈ భారత దేశంలో సంచార జాతులను హీనంగా చూస్తున్నారు అని ఆవేదన తెలియజేశారు నేడు ప్రతి కులానికి రిజర్వేషన్లు ఉన్న గాని సంచార జాతులకు లేదని నేటి వారి దుస్థితి పరిస్థితి ఈనంగా దయనీయంగా బతుకుతూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు సంచార జాతులను ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని సామాజిక ఆర్థికంగా విద్యా,ఉద్యోగ, వైద్య,ఆరోగ్య ఉపాధి అన్ని రంగాల్లో మరియు ముఖ్యంగా రాజకీయంగా వెనుకబడి ఉన్న వారికి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామపంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సహకార సంఘాల ఎన్నికల్లో ఎటువంటి రుసుములు లేకుండా రాజకీయంగా పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్నారు. నేటికీ రాతియుగంలో ఉన్న సంచార జాతులు తమ హక్కుల కోసం పోరాడి ప్రత్యేక కేటగిరీలో చేర్చేదాక సంచార జాతులందరూ ఒక్కటై వారి రిజర్వేషన్లు సంపాదించుకునే వరకు ఈ సంచార జాతుల పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. సంచార జాతకులకు ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం వారిని పూర్తిగా ఆదుకోవాలని అలాగే ప్రతి ఒక్క సంచార జాతకుల కులాలకు పూర్తి సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్ పేరుతో గణేష్ లడ్డు లక్కీ డిప్


నవయుగ ఉత్సవ కమి
రెడ్డి కాలనీ, మిర్యాలగూడ.
13వ వార్షికోత్సవము
నెం. 98
లడ్డు లక్కీ డ్రా రశీదు
తేది
పేరు శ్రీ Y.S. Jagan mohan reddy
అడ్రను A.P. Ex-CM @ Ramu
GANDHE RAMU
అక్షరాల : నూటపదహారు రూపాయలు మాత్రమే
Contact No. 9440364298
రూ॥ 116/-
తీసుకున్న వారి సంతకం.

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

ఆయన వైయస్ జగన్ వీరాభిమాని, గణేష్ ఉత్సవాల్లో సైతం జగన్ పేరుతో రషీదు రాయించి లక్కి డిప్ లో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరుతో వినాయక ఉత్సవాల్లో లడ్డు లక్కీ డిప్ లో వేయడం జరిగింది.వివరాల ప్రకారం.. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వీరాభిమానిగా ఉన్న మిర్యాలగూడ రైస్ మిల్లర్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గాదె రాము పట్టణంలోని నవయుగ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రెడ్డి కాలనీలో 13వ వార్షికోత్సవ సందర్భంగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపంలో ఉన్న లడ్డు వేలంపాట కోసం 116 రూపాయల లక్కీ డిప్ ను హుండీలో వేయాల్సి ఉంటుంది. లక్కీ డిప్ లో ఎవరికి వస్తే వారికి గణేష్ లడ్డూను అందజేస్తారు. కాగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని గాదె రాము లక్కీ డిప్ లో 116 రూపాయలు చెల్లించి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరుతో రషీదు తీసుకుని లక్కీ డిప్ లో వేశారు.

## వినాయకుడికి దంపతుల పూజలు: బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్



మునుగోడు సెప్టెంబర్ 08 (నిజం చెబుతాం):మునుగోడు మండల కేంద్రములో నవతరం యూత్ ఆధ్వర్యములో నెలకొల్పిన వినాయక మండపం వద్ద ఆదివారం మొదటిరోజు ఎంపీటీసీ 1 బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ లు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ సభ్యులు వెంకట్, వినయ్,సిద్ధు,రాజేష్,సంజయ్,పండు,సిద్దు తదితరులు పాల్గొన్నారు...

## వర్ధమాన కళాకారుల సన్మానం

**- ముఖ్య అతిథిగా డాక్టర్ మూసా ఆలీ ఖాన్**




మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన కళాకారులను గుర్తించి, వారికి పురస్కారాలు అందించేందుకు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ కళాకారుడు, వర్ధమాన కళామతల్లి ముద్దుబిడ్డ డాక్టర్ మూసా ఆలీ ఖాన్ హాజరై తన అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నీ పైన ఎవరైనా రాళ్ళు వేస్తే, ఆ రాళ్లను నీ జీవితం లో ముందుకు వెళ్ళడానికి మైలురాళ్ళుగా మార్చుకోవాలి" అని చెప్పారు. అలాగే, ఈ అవార్డులు కళాకారులకు ప్రోత్సాహం మాత్రమే కాకుండా, వారి ప్రతిభను ప్రపంచానికి తెలియజేసే వేదికగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

ఈ సన్మాన కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ మూసా ఆలీ ఖాన్, తనకు ఆహ్వానం ఇచ్చిన ఫౌండేషన్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ వేణుగోపాల చారి, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పలు రంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ఒక కళాకారుడిగా ఇలాంటి సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సినిమా జర్నలిస్టులు, యూట్యూబ్ ఛానెల్స్, గాయనీ గాయకులు, సంగీత దర్శకులు, ఇతర ప్రముఖ కళాకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

చౌటుప్పల్,సెప్టెంబర్ 8(నిజంచెపుతాం):




చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్నా పక్కా సమాచారంతో గ్రామానికి చెందిన బక్కతట్ల జంగయ్య ఇంట్లో తనకిఖీ నిర్వహించగా 7 లీటర్ల లిక్కర్ ను స్వాధీనం చేసుకొని పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాలలో మరియు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే 8712662481 నెంబర్ కు ఫోను చేసినచో మీ వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు.

# తెలంగాణలో గత తొమ్మిది నెలలుగా పరిపాలన పూర్తిగా విఫలమైంది..

- ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు లక్షల రుణమాఫీ చేసే ఆలోచన ఉందా లేదా??
- రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి రైతు భరోసా వెంటనే ప్రారంభించాలి బి ఆర్ఎస్ పార్టీ డిమాండ్
- 15000 రైతు భరోసా మీద రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత ఉందా లేదా??
- వరద బాధితుల విషయంలో ప్రభుత్వానికి అవగాహన లేక ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేకపోయారు
- రెండు లక్షల రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకోవాలని రైతులకు క్లారిటీ ఇవ్వాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఏమనుకుంటుంది ఏం చేద్దాం అనుకుంటుంది ఎంతవరకు రుణమాఫీ చేస్తారు ఒక స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు క్యాబినెట్ మంత్రులు పూటకో మాట పొంతన లేని సమాధానాలు వారానికో మాట రోజుకో మాట ముఖ్యమంత్రి ది ఓ మాట చెప్పాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర క్యాబినెట్ లో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు.రైతుల రుణమాఫీ విషయంలో అట్టర్ ఫ్లాప్ అయిన ప్రభుత్వం రైతాంగాన్ని గందరగోళ పరిస్థితులలోకి నెట్టేసిందని అన్నారు

ముఖ్యమంత్రికి మంత్రులకు సరియైన అవగాహన లేకపోవడమే ప్రతి విషయంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎద్దేవా చేశారు

రైతు రుణమాఫీ 49 వేల కోట్లు చెప్పి మళ్లీ దాన్ని 31 కోట్లు అని మరోసారి చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లు పెట్టామని ఇప్పటివరకు 18 వేల కోట్లు రిలీజ్ చేశామని చెప్పి ఇప్పటివరకు పదివేల కోట్లు కూడా చేర్చలేదని తెలియజేశారు.బ్యాంకుల నుండి సమాచారం తీసుకుని రైతులను మోసం చేయడం కొరకు అగ్రికల్చర్ అధికారులను కలవాలని బ్యాంకులను కలవాలని కలెక్టర్ ను కలవాలని మళ్లీ ఇప్పుడు మీ ఊరికే పంపిస్తామని రాష్ట్రంలో ఉన్న రైతులకు ఒక స్పష్టత లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల ముందు రైతులను మోసం చేసిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు మోసం చేయాలని చూస్తుందని ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం ఇంకోటి ఉండదని అన్ని రంగాల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని 2014 కంటే ముందు ఏ పరిస్థితి అయితే ఉందో విద్యుత్ రంగంలో ఆ పరిస్థితి మళ్ళీ తీసుకొచ్చారని ముఖ్యమంత్రి స్థాయి నుండి మంత్రుల వరకు వ్యక్తిగత సంపాదన మీద పడ్డారని ప్రజలకు సేవలు అందించాలన్న ఆలోచనలో ఏ ఒక్కరూ లేరని అన్నారు. రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకోవాలని రైతులకు క్లారిటీ ఇవ్వాలని మిమ్మల్ని నమ్మి 2 లక్షల రుణమాఫీ చేస్తారని 15000 రైతు భరోసా ఇస్తారని నమ్మి రాష్ట్ర రైతులు మొత్తం మీకు ఓట్లు వేసి అవకాశమిచ్చారని మిమ్మల్ని గెలిపించింది రాష్ట్ర రైతాంగమే అన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు, రెండు లక్షల రుణమాఫీ చేసే ఆలోచన ఉందా లేదా రాష్ట్ర ప్రభుత్వ స్పష్థత ఇవ్వాలని వానాకాలం వచ్చే సమయం వచ్చిన రైతు బంధు లేదు రైతు భరోసా లేదు వెంటనే రైతు భరోసా ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ఖమ్మం సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ నర్సంపేట ములుగు ఆదిలాబాద్ చాలాచోట్ల లక్షలాది పంట నష్టం అయ్యిందని పెట్టుబడి సాయం ఇవ్వక ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు వరద బాధితుల విషయంలో ప్రజలు అధికారులు నాయకుల నుండి ఏ సహాయం అందలేదని తెలిపినట్లు తెలియజేశారు ప్రభుత్వానికి సోయం ఉందా ముందస్తు ప్రణాళిక లేక రాష్ట్ర ప్రజలను రైతులను ఇబ్బందులు పాలు చేస్తుందని పరిపాలన అనుభవం లేక మీ సోమరితనంతో వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేకపోయారని మండిపడ్డారు

ప్రతిపక్షంగా మా పాత్ర మేము పోషిస్తుంటే మాకు ఆటంకాలు కలిగిస్తున్నారని తెలియజేశారు.

## బెల్ట్ షాపులు లేని గ్రామంగా ప్రకటిస్తే మీ గ్రామానికి పది లక్షల రూపాయలు



మునుగోడు సెప్టెంబర్ 08 (నిజం చెబుతాం): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మునుగోడు మండలంలోని పులిపలుపులజ.న్మస్థాన్ పల్లిలిగుండ్లోరిగూడెం.దుబ్బ కాలువ

గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకూడదు, అమ్మితే గ్రామస్తులు ఎవరైనా పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు తెలిపారు.గ్రామంలోని ముగ్గురు బెల్ట్ షాప్ నిర్వాహకులను సమావేశం వద్దకు పిలిచి మీరు మందు అమ్మకూడదు,అమ్మితే మీరు కేసుల పాలై జైలుకు వెళ్లడం ఖాయమని,మేమే దగ్గరుండి పోలీసులకు పట్టిస్తామని మహిళలు,గ్రామస్తులు తెలుపగా తాము అమ్మడం లేదని,ఇక నుండి భవిష్యత్తులో కూడా అమ్మమని అమ్మితే మాపై ఏ చర్యలు తీసుకున్న సిద్ధమేనని తెలిపారు

త్వరలో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి గారిచే మీ గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేపిస్తామని అదేవిధంగా గ్రామ కమిటీకి, బెల్ట్ షాప్ నిర్వాహకులకు ఎమ్మెల్యే గారిచే సన్మానం చేపిస్తామని సమావేశంలో తెలిపారు.

అనంతరం గ్రామస్తుల సమక్షంలో 5 గురు మహిళలు 5 గురు పురుషులతో (%ఎణజ%) గ్రామ అభివృద్ధి కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న, మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు, మాజీ సర్పంచ్ స్వామి,మాజీ సర్పంచ్ లు చెరుకుపల్లి వెంకన్న , కాంగ్రెస్ నాయకులు దోటి నారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు,ఈర్ల సత్తయ్య గారు,బొల్లం మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## సుందరం హౌసింగ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మానం



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం

గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ హౌసింగ్ లోన్ ఫైనాన్స్ కంపెనీ అయినటువంటి సుందరం హౌసింగ్ ఫైనాన్స్ సూర్యాపేట బ్రాంచ్ వాళ్ళు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉన్న ఉపాధ్యాయులందరిని సన్మానించడం జరిగింది మరియు విద్యార్థులందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. సుందరం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖమ్మం క్లస్టర్ మేనేజర్ శ్రీ రవి ప్రసాద్ గారు మరియు బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ పూర్ణచంద్ర గారు వారి యొక్క బ్రాంచ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ పడ్డగండ్లు మరమ్మత్తులు చేసివెంటనే నీళ్లు విడుదల చేయాలి-డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి



నేరేడు చర్ల 8/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మండలం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పు రెడ్డి మాట్లాడుతూ

వర్షం వల్ల తెగిన నాగార్జున సాగర్ ఎడమ కాలవలుకట్టలు వెంటనే పూడ్చి వెంటనే నీళ్లు ఇవ్వాలి .లేకపోతే మునగాల గేట్ల వరకు ఇచ్చి అయినా ఆదుకోవాలి. ఇంకా వరి నాట్లు వేయకుండా చాలా మందిరైతులు ఇబ్బంది పడుతున్నారు. నార్లు పోసి ఎక్కువ రోజులు కావడం వలన వెంటనే వరి నాట్లు వేయకపోతే రైతులు నష్ట పోయే ప్రమాదం వుంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ వెంటనే చొరవ తీసికొని నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. వర్షాల వల్ల మళ్ళీ గండ్లు పడే ప్రమాదం వుంది కాబట్టి అధికారులు పర్యవేక్షించి ఇంకా ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలి. గతంలో కురిసిన వర్షాలకు మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనావేసి నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి .ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల బి ఆర్ .ఎస్.మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నాయకులు ఇనపాలపిచ్చిరెడ్డి, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు..

## పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షునిగా పాటి సుధీర్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం.



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన అధ్యక్షునిగా పాటి సుధీర్ రెడ్డిని నియామకం జరిపినట్లు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ సహకారంతో నియామకం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పిఆర్టియుటిఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పోతరాజు చంద్రశేఖర్ అసోసియేట్ అధ్యక్షులుగా బాణాల సంతోష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎలిజబెత్, మహిళా కార్యదర్శిగా శ్రీదేవి కార్యదర్శిగా రఘుపతి లు నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల పిఆర్టియు టీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు

**తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం**



తుంగతుర్తి మండల కేంద్రంలోని పలు వినాయకుని మండపాల వద్ద ఆదివారం రోజున అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక మండపాల లో ప్రత్యేక పూజల్లో పులుసు వెంకటనారాయణ గౌడ్, వెంకట రామ నరసయ్య, డాక్టర్ చారి గాజుల సోమన్న సురేష్ ఒరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి తల్లాడ బిక్షం శ్రీను మా శెట్టి వెంకన్న, తల్లాడ సూర్య కళ ,పద్మ ఈగ కవిత తోట సులోచన శ్రీదేవి నెమరుగమ్మల నిర్మల గుజ్జా రాణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల 8 నిజం చెపుతాం న్యూస్:

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివార%శీ% నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాటిఎన్నికల సభల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేస్తారని హామీ ఇచ్చి ఉన్నారని, రాష్ట్రంలో మూడు వంతుల ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లేక ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులే ఎవరి గది వారు శుభ్రం చేసుకునే దుస్థితి ఇవాళ రాష్ట్రంలో నెలకొని ఉన్నదని గత సంవత్సరం ఆయా గ్రామపంచాయతీలోని సిబ్బందితోనే ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించారని , కనీసం ఈ ప్రభుత్వమైనా అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినిల సంఖ్యకు తగువిధంగా మరుగుదొడ్లు లేవని రాష్ట్రవ్యాప్తంగా 70% పాఠశాలలకు రక్షిత మంచినీటి సౌకర్యం లేదని స్వాతంత్రం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా తాగడానికి మంచి నీళ్లు ఇవ్వండి మహాప్రభో అని విద్యార్థులు ప్రభుత్వాన్ని దేభరించడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రజలను గాలి కొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కోదాడ హుజూర్నగర్ ప్రజలు కన్న బిడ్డలన్నారు-
- కన్న బిడ్డలను వదిలేసి హైదరాబాదులో మకాం వేశారు-
- ఓట్లప్పుడు కోట్లు గుమ్మరించిన నాయకులు నేడు జాడలేరు-
- వరద బీభత్సంతో పూట గడవని స్థితిలో జనం ఉన్నారు-
- వరద బాధితులకు వెంటనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి-
- ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నష్టపరిహారాన్ని ఇప్పించాలి-
- నాయకుల ఇండ్లలో కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి-
- నెమలిపురి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా-
- ఆదుకోవడం అంటే పాత బట్టలు వసూలు చేయడమా ఇచ్చేవారు ఎవరు-
- క్షేత్రస్థాయిలో ఉండి అధికారులతో పని చేయించాలి- కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచామ్
- రాజకీయాలకతీతంగా ప్రజలను ఆదుకోమని డిమాండ్ చేస్తున్నాం- బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు ఘాటు విమర్శలు-



కోదాడ, సెప్టెంబర్ 08(నిజం చెపుతాం)

వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు ఘాటుగా విమర్శించారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కోదాడ, హుజూర్నగర్ ప్రజలు అన్న బిడ్డలని ఎన్నికలకు ముందు ప్రచారాలు చేసుకొని గెలిచిన తర్వాత కన్న బిడ్డలను గాలికి వదిలేసి హైదరాబాదులో మకాం వేశారని విమర్శించారు. కోదాడ ప్రజలు వరద బీభత్సంలో చిక్కుకొని నీళ్ల కోసం తిండి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కాబోయే ముఖ్యమంత్రి నాని చెప్పుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నష్టపరిహారం ఇప్పించడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు వరద నష్టాన్ని నాయకుల ఇండ్లలో కూర్చొని కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. నెమలిపురి గురుకుల పాఠశాల విద్యార్థులు మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఇది నాయకులకు కనబడట్లేదని ప్రశ్నించారు పట్టణంలో పారిశుధ్యం లోపించిందని దోమలు స్వైర వ్యవహారం చేస్తూ ప్రజలంతా అంటువ్యాధులతో జ్వరాలతో మంచానపట్టారని ప్రభుత్వ వైద్యశాలలో రక్తం రిపోర్టర్ రావడానికి రోజుల తరబడి పడుతుందని పట్టించుకోవాల్సిన నాయకులు జాడ లేకుండా పోయారని ఘాటుగా విమర్శించారు కరోనా సమయంలో కోదాడ ప్రజలకు అండగా నిలబడి ప్రైవేట్ ఉద్యోగులకు వేతనాలు లేక పూట గడవని స్థితిలో ఉన్న సమయంలో నిత్యవసర సరుకులను అందజేసే ఆదుకున్నామని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు స్థానికంగా ఉంటే అధికారులు సమర్థవంతంగా పనిచేస్తారన్నారు. సుమారు 15 16 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని రాజకీయాలకతీతంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ పట్టణ అధ్యక్షులు నయీమ్, మండల పార్టీ అధ్యక్షులు అక్కెనపల్లి జానకి రామాచారి, నల్ల భూపాల్ రెడ్డి, ములుగురి నాగరాజు, తాళ్లూరి శ్రీనివాస్, గట్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల బిచ్చం, పార్టీ మండల నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం..




నేరేడుచర్ల 8/ నిజం చెపుతాం న్యూస్ :

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవము ను పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని పెన్షనర్స్ ల భవన్ లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేసి రిటైర్డ్ అయిన వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయం అని తెలియజేశారు రిటైర్డ్ అయిన వారందరూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు సన్మాన గ్రహీతలైన విశ్రాంత ఉద్యోగులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ తరఫున శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి కోశాధికారి ఎస్ కే యూసుఫ్ మాజీ ఆర్సి సుందరి నాగయ్య చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి మాతంగి సైదులు చిలక రాజు శ్రీను గంట రంగారెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి సత్యనారాయణ కొప్పుల రంగారెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్ పూర్ణచంద్ర రెడ్డి కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి బండి బుద్ధారెడ్డి మొదలగు వారు సన్మాన గ్రహీతలైన పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి కొప్పుల రంగారెడ్డి నిమ్మల పాండురంగయ్య మెంచ్ శ్రీరాములు ఇంజమూరు వెంకటమ్మ లను సన్మానించారు సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ రిటైర్డ్ అయినా మాలాంటి వారిని లయన్స్ క్లబ్ గుర్తించి సన్మానించినందుకు క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం.



ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున కార్గే కు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అప్పజెప్పడం దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజాపాలన అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. బీసీ సామాజిక వర్గానికి పిసీసీ పగ్గాలు అప్పజెప్పడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి పిసిసి పగ్గాలు అప్పజెప్పడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## పెన్ పహాడ్ మండలంలో భారీ వర్షాలకు కూలిన ఇల్లు





పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల లక్ష్మమ్మ , అనంతరంలో మామిడి వెంకటేశ్వర్లు , పొట్లపాడు లో ఒక నిరుపేద ఇల్లు ,ఇల్లు పాతగోడలు కావడంతో వర్షం నీటికి నాని శుక్రవారం కూలింది. దాంతో లక్ష్మమ్మ కుటుంబం వర్షంలో రోడ్డున పడింది. ఎన్నో ఏళ్లుగా నూతన గృహాల కోసం ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగులుతుంది. గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరు కింద మంజూరు చేసిన ఇళ్లను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయగా, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్న ఇందిరమ్మ ఇళ్లు నేటికీ కలగానే మిగిలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన గృహాలు ఇంకా ఎప్పుడు ఇస్తారోనని పాత మట్టి గోడల ఇల్లులు, కిరాయి ఇళ్ళలో నివసించే ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇకనైనా ఇల్లులు కట్టుకునే వారికి ఆర్థిక సహాయం అందించి, నూతన గృహాలు మంజురయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే కూలిన ఇంటిని ఆర్ఐ రంజిత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం నుండి బాధితులకు సహాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక ప్రత్యేక పూజలు



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం:

అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా పూజలు ప్రారంభించినారు నవరాత్రులు తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించనున్నారు పెన్ పహాడ్ మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో వినాయకుని మండపాల వద్ద ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించినారు కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామంలో అశోక నగర్ లో రామాలయంలో, ఎస్సీ కాలనీలో, గౌడ్స్ వారి వీధిలో, గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ,రామినేని నరేష్ పాల కేంద్రం వద్ద, అర్చకులు ఇరు వంటి నరేందర్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో దేవాలయం వద్ద మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు స్వాతి, దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మల్లెపల్లి కరుణాకర్, శైలజ ,ప్రవళిక, చెరుకుపల్లి నాగేశ్వరరావు, బొల్లమల్ల సురేష్, జడ అభినవ్, పండు, గడ్డం నరేష్, కత్తి మహేష్, మసనం నిఖిల్ ,రేపల్లె కళ్యాణ్, గణేష్ , కిరణ్, శోభన్, విజయ్, హుస్సేన్ ,బొల్లెపల్లి నవీన్, డాక్టర్ లాలు, లోకేష్, బాపనపల్లి నవీన్, నన్నెపంగా కిరణ్, చింతమల్ల నవీన్ మరియు వివిధ గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీ సభ్యులు....

జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయితబోయిన రాంబాబు గౌడ్, బుక్క రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయి గౌడ్, కార్యదర్శి నందిపాటి సైదులు, కోశాధికారి వేల్పుల ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి అజయ్ గౌడ్, పుట్ట రాంబాబు గౌడ్ , కొమ్మగొని సైదులు గౌడ్ పాల్గొన్నారు...

## దేశ రక్షణకు యువతను తయారు చేయడే లక్ష్యం



జిల్లా కేంద్రంలో శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమి ప్రారంభం

తల్లుల చేతుల మీదుగా ప్రారంభించిన నిర్వహకులు

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేటః దేశ రక్షణకు నేటి తరం యువతను తయారు చేయడమే లక్ష్యంగా శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమి పని చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిపర్తి శ్రీకాంత్, అకాడమిక్ డైరెక్టర్ గుడిపూడి కృష్ణలిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంకు వెళ్లే దారిలో శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమిని వారి తల్లులు గొట్టిపర్తి భిక్షమమ్మ, గూడిపుడి వెంకమ్మల చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో ఉండేలా, పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చేలా శిక్షణ ఇస్తామన్నారు. తమ అకాడమిలో సైనిక్ స్కూల్ తో పాటు రాష్ట్రీయ మిలటరీ స్కూల్, నవోదయ స్కూల్ లలో ఎంట్రన్స్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ పరీక్షలకు జనవరి 2025 వరకు 12, 15 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. తమ అకాడమిలో వారం రోజుల పాటు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు డెమో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి క్రమశిక్షణతతో ముందుకు సాగేలా తీర్చిదిద్దుతామన్నారు. అకాడమి ప్రారంభోత్సవంలో జబర్దస్త్ టీం సభ్యులు సందడి చేశారు. వారు చేసిన స్కిట్ లు విద్యార్థులు, సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అనంతుల వెంకన్న గౌడ్, జబర్దస్త్ టీం సభ్యులు వెంకి మంకి, చిత్రం శ్రీను, వినోదిని, హరిత, చిట్టిబాబు, నాగతేజ, నాగిరెడ్డి, లండన్ డ్రాయర్, పిట్టల శ్రీకాంత్, కరుణకర్, వంశీ, సాయి చరణ, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం బీసీ సామాజిక నేతకు టిపిసిసి అధ్యక్షుడిగాఇవ్వడం గొప్ప విషయం



**తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్**

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్

బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన సభ్యులతో కలిసి తన కార్యాలయలాంలో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు .మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గౌడ సామాజిక వర్గం తరఫున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్ ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ రాపర్తి జానయ్య గౌడ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి చామగెడ్డ బ్రిడ్జి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది

### స్తంభించిన రాకపోకలు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 8) గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలో ఉన్న చామగెడ్డ బ్రిడ్జి కురుస్తున్న భారీ వర్షం కారణంగా వరద ఉధ్రతను తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి కొట్టుకుపోయింది ఈ రహదారి వెంట రాకపోకలు చేసే ఎన్నో గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకుల కోసం ఇదే రహదారిపై సుమారురెండుపంచాయితీ లుఅమ్మవారి దారకొండ పంచాయితీ,వంచుల పంచాయితి గల గ్రామాలు సుమారు 30 గ్రామాలు ఎమర్జెన్సీ విషయంలో ఆసుపత్రికి వెళ్లాలన్న మార్కెట్ కి వెళ్లాలన్న ఆఫీస్ పనిమీద వెళ్లాలన్న ఈ రోడ్ మీదగా ఈ బ్రిడ్జి ద్వారా వెళ్లాల్సి ఉంది ఈ బ్రిడ్జి కూలిపోవడంతో నిత్యవసర సరుకులు తెచ్చుకునే రాకపోకలు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులుగా ఎదుర్కొంటున్నారు ఈ బ్రిడ్జి నిర్మాణానికి జిల్లా అధికారులవారు స్పందించి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని సొరవ తీసుకోవాలని నూతన బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడతారని ఆయా 30 గ్రాముల ప్రజలు కోరారు



## తోటగూడెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



ఏలూరు సెప్టెంబర్ 8( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం తోట గూడెం గ్రామంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామంలో పారిశుధ్యం క్షీణించి, అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీలో పారిశుద్ధ్యం క్షీణించి రోగాలు వ్యాప్తి చెందకుండా గ్రామమంతా సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గ్రామంలో కాలువల లోని పూడికలను తొలగించి బ్లీచింగ్, ఇతర రసాయనాల తో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీటి ట్యాంకులు వద్ద శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. గ్రామంలో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడకుండా పంచాయతీ ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ లో సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలను, వర్షాల కారణంగా పేరుకుపోయిన సిల్తును లతో ప్రోక్లైన్ తో తొలగించినట్లు తెలిపారు.

## వినాయక అన్నప్రసాద వితరణ



పార్వతీపురం సెప్టెంబరు 8(నిజం చెపుతాం ప్రతినిధి) : చర్చ్ వీధి లో ఉన్న మున్సిపల్ పార్క్ ఆవరణలో వివేక్ కోలని ఆక్టివ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల వినాయకుని మహోత్సవాలు నిర్వహిస్తున్న సంధర్భంగా ఈ రోజు గణేశుని అన్నప్రసాద వితరణ కార్యక్రమం కార్యదర్శి ఆర్మీ రమేష్ సారధ్యంలో భారీ ఎత్తున నిర్వహించి సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాదాలు అందించారు.కోలనీ వాస్తవ్యులు డాక్టరు ఉమకాంత్ రెడ్డి న్యూరో వైద్యులు గణేశుని ప్రతిమను సమకూర్చారు. వివేక్ కాలనీ యాక్టివ్ అసోసియేషన్ సభ్యులు సహకారంతో భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. భక్తులందరూ విరివిగా విచ్చేసి స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించి వినాయకుని ఆశీర్వాదం పొందారు. ఈ వినాయకుని ఉత్సవాలు నిర్వహించడానికి మరియు అన్నదానం కార్యక్రమము జయప్రదం కావడానికి అసోసియేషన్ సభ్యులు గౌతమ్,ఉమకాంత్, రవికుమార్, కాళిదాసు, సిద్దూ, సుబ్బు,జగన్, కార్తీక్, సాగర్ , కన్నంనాయుడు, లాలు,తదితర సభ్యులు సహకారం అందించి గణేషుని మండపం అందంగా తీర్చిదిద్ది మహోత్సవాలు మరియు అన్నదానం కార్యక్రమము విజయవంతం చేస్తున్నందుకు కాలనీ వాసులు మరియు భక్తులు అనందం వ్యక్తం చేశారు.

## ఏలూరులో నియోజకవర్గంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు**



ఏలూరు సెప్టెంబర్ 8( నిజం పత్రిక ప్రతినిధి) : తుఫాన్ ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు కోరారు.. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ హెచ్చరికలు జారీ చేయడం, మ్యాప్ లో ప్రజలు ప్రభుత్వం అధికారులు అందిస్తున్న సూచనలను పాటిస్తూ రక్షణ పొందాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రస్తుత వర్షాలు పరిస్థితి కారణంగా అవసరం ఉంటేనే బయటికి రావాలని, లేని పక్షంలో ఇళ్లకే పరిమితం మంచిదని ఆయన అన్నారు..

ముఖ్యంగా తుఫాన్ సమయంలో పిడుగులు పడే అవకాశం ఉందని దీనికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.ఇటీవల కాలంలో వాతావరణ పరిస్థితుల కారణంగా జ్వరాలు అధికంగా ఉన్నాయని,జ్వరాలు వచ్చిన వారు తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించి వారు సూచించిన మందులను వాడాలని రెడ్డి అప్పల నాయుడు కోరారు.

## వాయువు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా గూడెం కొత్త వీధి మండల ప్రజానీకం అప్రమతంగా ఉండాలని మండల ఎంపీపీ బోయిన కుమారి విజ్ఞప్తి

నిజం న్యూస్ గూడెం కొత్తవిది అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 8)

అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండల పరిధిలో గల ప్రజానీకానికి నాయొక్క విజ్ఞప్తి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల అధిక వర్షాలు కురుస్తున్న కారణంగా మండల పరిధిలో గల 16 పంచాయతీల, ప్రజలందరి ఇళ్లలోనే ఉండండి అత్యవసరం అయితే గానీ బయటకు రావద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను.

ఈరోజు కురిసిన అకాల వర్షానికి గాను, గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ, చామగడ్డ వంతెన కొట్టుకుపోవడంతో 30 గ్రామాలకు బాహ్యాప్రపంచంతో తెగిన సంబంధం. ఈ విషయం తెలుసుకొని మండల ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సూపర్ సర్పంచ్ వనపల రాజేష్ , వై సర్పంచ్ శ్రీధర్ బాబు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి హుటాహుటిన ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. కావున మండల పరిధిలో గల -వివిధ శాఖల ప్రభుత్వ ప్రతినిధులు తుఫాను కారణంగా ఈరోజు ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షానికి గాను మండల పరిధిలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను సోమవారం నకు తీవ్ర వాయుగుండం గా మారనుంది, కొండ ప్రాంతాలను ఆనుకుని ఉన్న గ్రామాలలో కొండ చర్యలు విరిగిపడే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి, అలాగే వాగులు పొంగిపొర్లు అవకాశం ఉన్నందున మండల పరిధిలో అన్ని





గ్రామాల ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాగులు తీవ్రంగా ప్రవహించే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించగలరని, కోరుతూ వర్షాల వలన ఇల్లు కోల్పోయిన, పంట నష్టం జరిగిన, ఇతర ఏ నష్టం జరిగిన, నా దృష్టికి తీసుకొని రాగలరని ప్రజలకు తెలియజేస్తున్నాను.

# బాసర త్రిబుల్ ఐఐటీలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### రెగ్యులర్ విసి ని నియమించాలి

నిజం న్యూస్ సెప్టెంబర్ 8(

బాసర త్రిబుల్ ఐఐటీ ఇన్చార్జి వీసీ పై నకిలీ బిల్లులు విద్యార్థుల సమస్యలను పక్కదారి పట్టించడం,అవినీతి ఆరోపణలు ఉన్నాయి, కావున చర్యలు తీసుకోవాలని పర్మనెంట్ వీసిని నియమించాలి .

ఐఐటి బాసర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా అవినీతి అధికారులతో బాసర త్రిబుల్ ఐఐటి కొనసాగుతున్నదని అన్నారు ముఖ్యంగా మిస్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, నాసిరకమైన భోజనం విద్యార్థులకు అందించడం విద్యార్థులను ఆకాంక్షలను విస్మరించడం వంటి చర్యలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బాసుల త్రిబుల్ ఐటీ



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి పర్మినెంట్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులకు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను బాసర త్రిబుల్ ఐఐటి ని నిర్లక్ష్యము చేసి నారని, 10/10 మార్కులు వచ్చిన విద్యార్థులు గత ప్రభుత్వం 12 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్నదిప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర త్రిబుల్ ఐఐటివిద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే తగిన చర్యలు తీసుకోవాలని వెంటనే రెగ్యులర్ వి సీ నీ నియమించాలని విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్8( నిజం న్యూస్ )ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వినాయక చవితి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, టిఆర్ఎస్ సీనియర్ నేతలు కొత్త రామారావు, పి జితేందర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, అధ్యక్షుడు జట్ట కిషోర్ టిఆర్ఎస్ నేతలు ముష్యం శ్రీనివాస్, ఆకిటి బాల్ రెడ్డి, ఏదుల కొండల్ రెడ్డి, కే జగన్,చింతల నరసింహారెడ్డి, పిట్టల నరేష్, మాస శేఖర్, ఏమాండ రామ్ రెడ్డి, సుక్క కిరణ్, గౌరిగే ఐలేష్, కాలేరు జై నవీన్, సర్ మౌంట్ స్కూల్ విజేందర్ రెడ్డి పలువురు ఉత్సవ సమితి నేతలు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా గణపతి వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, ( నిజం న్యూస్)**



ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో గణపతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు బాగుండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణపతికి వివిధ రకాల నైవేద్యాలను ప్రసాద్ వాళ్ళను ఏర్పాటు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. అనంతరం ఉప్పల్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ని కలిసిన ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8( నిజం న్యూస్)తెలంగాణ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పరమేశ్వర్ రెడ్డి ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి మహేష్ గౌడ్ ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు.

## వినాయక మండపాల ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్ ) రామాంతపూర్ డివిజన్ కి సంబందిత పలు కాలనీ లు ప్రగతినగర్ ,నేహ్రూనగర్ ఐశ్వర్య హైట్స్ ,గాంధీ నగర్ వినాయక మండపాలను దర్శించి ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి వారితో పాటుగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావ్ పాల్గోన్నారు ...ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బోసాని పవన్ ,చాంద్ పాషా ,శ్రీకాంత్ గౌడ్ ,తిప్పని సంపత్ ,ప్రశాంత్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు ...

## వారాహి హొటల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, ( నిజం న్యూస్) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి హొటల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ హొటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , నాయకులు ఉస్మాన్ నిర్వహకులు యం సంతోష్ రెడ్డి నర్సింహ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ సాయిబాబా కాలనీలో వినాయక మండపాన్ని దర్శించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్)ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ సాయిబాబా కాలనీ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలు అంబటి సత్యనారాయణ బిక్షం రెడ్డి కోటేశ్వరరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లెక్కల అజయ్ రెడ్డి సవుల్లా సురేష్ రబకావత్ రెడ్డి రామచంద్ర రెడ్డి కొండల్ రెడ్డి వెంకట్ రెడ్డి రామచంద్రయ్య కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

## సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే: సిపిఐ




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ కార్యదర్శి జే. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ అన్నారు. ఆదివారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఎర్రకురుమయ్య అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలలో 'బాంచన్ ని కాల్మొక్త'అనే సామాన్య ప్రజలను గ్రామ గ్రామాన చైతన్యం చేసి పోరాట వీరులుగా తీర్చిదిద్దింది కమ్యూనిస్టులేన్నారు. ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కూడా కమ్యూనిస్టు లేనన్నారు. నిజాం పాలన నుంచి తెలంగాణను విముక్తం చేసి, దేశంలో దేశంలో విలీనానికి కృషి చేసింది కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. దాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని, తిప్పి కొట్టాలన్నారు. విలీనం, విమోచనం, విద్రోహం ఏ పేర్లతో నిజాం, నిజాం తాబేదారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వీరు లేనన్నారు. విలీనం, విద్రోహం, విమోచనం పేరు ఏదైనా పోరాడింది ప్రజలను నిజాం నుంచి రక్షించింది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరును వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టేందుకు, సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 17వ తేదీ వరకు పోరాట వారోత్సవాలకు సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. పి కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు జయమ్మ, ఎర్రకురుమన్న, చిన్న కురుమన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, ( నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ నివాసంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నివాసంలో పిల్లలు ఏర్పాటు చేసిన మినీ విఘ్నేశ్వరుని మండపంలో ప్రత్యేక పూజలు చేసి , అనంతరం సాయిరాం నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ వినాయక చవితిని సుఖ సంతోషాలతో ఆనందోత్సవాలతో చేసుకోవాలని కొనియాడారు. కార్యక్రమంలో బన్నాల కుటుంబ సభ్యులు వాణి , శ్రీకాంత్ లావణ్య, సౌగండ్ ,గౌతమ్ సాయి రమ కృష్ణ , శ్రీ చరణ్ సాయి సమీక్ష, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ అధ్యక్షులు జెట్టా కిషోర్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కొక్కొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, శ్యామ్, సుఖ కిరణ్, ఏమండ్ల రామ్ రెడ్డి, అలెగ్జాండర్ మొదలగువారు పాల్గొన్నారు

## పాల బిల్లుల కోసం రోడ్ ఎక్కిన పాడి రైతులు...




ఊరుకొండ న్యూస్ సెప్టెంబర్08 (నిజం చెప్తాం ) పాల బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాను నిరసిస్తూ పాడి రైతులు రోడ్డెక్కారు. రెండు మూడు నెలల బిల్లులు రాకపోవడంపై పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదివారం ఊరుకొండ మండలంలో జడ్చర్ల రహదారిపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమ ఆధారంగా జీవనం కొనసాగిస్తున్న బిల్లులు వెంటనే చెల్లించాలని సకాలంలో బిల్లులు రాక దాన కొనుగోలు ఆవుల నిర్వాణ కు అప్పులు చేయాల్సి వస్తుందని అన్నారు. పాఠశాలలో చదివే పిల్లల ఫీజుల చెల్లింపునకు రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని పాలపైన జీవనం సాగిస్తున్న రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలోపాడి ప రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిబాబా కాలనీ గణేష్ మండపం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్) ఆదివారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వారు సాయిబాబా కాలనీ గణేష్ మండపం ప్రతినిధుల ఆహ్వానం మేరకు గణనాదుని మండపం విచ్చేసి పూజలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ నూతన అధ్యక్షులు జెట్ట కిషోర్ మాజీ అధ్యక్షులు ఏమండ్ల రామ్ రెడ్డి, సుక్క కిరణ్, అలెగ్జాండర్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ గుప్తా కాలనీ అధ్యక్షులు లెక్కల అంజిరెడ్డి కార్యదర్శి సావుల్ల సురేష్, రమాకాంత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రామచంద్రయ్య, కొమురయ్య నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మా పోస్టర్ ఆవిష్కరణ



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఓ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ మా 2024 పోస్టర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తో కలిసి ఇంచార్జ్ డీడబ్ల్యూఓ జయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోషణ్ మా మాసం గా నిర్వహించడం జరుగుతుందని, నేటి సుపోషిత కిషోర బాలికలే రేపటి శక్తి వంతమైన మహిళలు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ వెంకటమ్మ, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది, ఉమెన్ హబ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక పట్ల వర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు శ్రీనివాస్ యాదవ్



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 8 (నిజం న్యూస్)బీకాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించిన సందర్భంగా కొత్తకోట పట్టణ కాంగ్రెస్ బిసి అధ్యక్షులు సీనియర్ నాయకులు కరాటే శ్రీనివాస్ యాదవ్ ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరాటే శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్యసాధనతో పనిచేసిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ నేడు కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం ఆయన కృషికి నిదర్శనం అని అన్నారు.

## వనపర్తి జిల్లా స్వేరోస్ నూతన కమిటీ ఎన్నిక: రాష్ట్ర స్వేరోస్ అధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్08 చిలక బత్తిని వీరయ్య ఆదేశానుసారం రాష్ట్ర మెంబర్ దేవన్న గారి ఆధ్వర్యంలో మరియు స్వేరో సీనియర్ జిల్లా నాయకులు అరుణ్ కుమార్ మద్దిలేటి మరియు వంశీకృష్ణ, రమేష్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెంబర్ దేవన్న మాట్లాడుతూ అక్షరం ఆర్థికం ఆరోగ్యం అనే నినాదంతో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు మరియు అగ్రకుల పేదల విద్యార్థులు అందరూ జ్ఞానవంతులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా దేవనీ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్డాకుల అశోక్ గా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి సీనియర్ నాయకులు గంధం అరుణ్ కుమార్, మద్దిలేటి, చిన్నస్వామి, గోపాల్ నాయక్, గంధం వంశీకృష్ణ గారు మరియు మండల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగపూర్ లో ప్రత్యేక గణపతి పూజలు:-ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో నెంబర్ 08 కుటుంబ సమేతంగా విఘ్నపతికి మొదటి పూజలు అందించిన వనపర్తి ఎమ్మెల్యే దేశమే దైనా తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో ప్రాశస్త్యం ఉంటుందని పేర్కొన్నారూ...వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారుకుటుంబ సమేతంగా సింగపూర్ వెళ్లిన ఆయన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగపూర్ లోని లిటిల్ ఇండియా ప్రాంతంలో గల తెలుగు సమాజం ఆధ్వర్యంలో వీరా ట్రేడర్స్ లో నిర్వహించిన వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారుసతీమణి శారద రెడ్డి కుమారులు నవనీత్ రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డిలు సైతం గణపతికి పూజలు చేశారు సాంస్కృతి సాంప్రదాయాలకు మేళవింపుగా ఉండే భారత సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాశస్త్యం ఉందని ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లిన భారతీయులు ఎంతో ఘనంగా ఇలాంటి పూజలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో వ్యాపారవేత్త శ్రీకాంత్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మ రెడ్డి శ్రీనివాస్, సాఫ్ట్ వేర్ ఉద్యోగస్తుడు శ్రీధర్ రెడ్డి, మణికంఠ రెడ్డి, గోకుల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## సకల దేవతాగణములకు అధిపతి వినాయకుడు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు వినాయకులను దర్శించుకొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది అంతం లేని ఆనందమయుతత్వమూర్తిఅని, బుద్ధికి,సిద్ధికి నాధుడని, సకలవిఘ్నాలకు అధినాయకుడని, చదువు,జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా,సకల కార్యాలను నెరవేర్చే వరసిద్ధి ప్రదాత వినాయకుడన్నారు వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో, ఆరోగ్యాలుతో జీవించాలని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## బాక్స్ క్రికెట్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, ( నిజం న్యూస్) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కె ఎల్ రెడ్డి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ నీ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు బద్రుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ..సుఖ సంతోషాలతో ఉండాలి



రామగుండం సెప్టెంబర్ 8, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఉండాలి ఎమ్మెల్యే అని అన్నారు.ఆదివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణేశ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.ఈ మేరకు ఎమ్మెల్యే దంపతులు గణేశుని వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు.గణేష్ ని దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రామగుండం నియోజకవర్గం లోని పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.ఈ ప్రాంత అభివృద్ధి లో నిత్యం అ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది అలాగే ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని పేర్కొన్నారు.

## కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 8, నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు,అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిపి.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ అడ్మిన్ డీసీపీ సి రాజు, ఇతర అధికారులతో లతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని,కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం,ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని,పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.పూజా కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్,ఆర్ ఐ సంపత్,ఆర్ఎస్ఐ శ్రావణి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాలను ఆకస్మికంగా సందర్శించిన సీపీ



రామగుండం సెప్టెంబరు 8,నిజం న్యూస్. వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్వయంగా పరిశీలించి,తగు సూచనలు, జాగ్రత్తలు,ఆదేశాలు చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఐజీ, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1,టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో..ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సీపీ. స్వయంగా సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి, అనుమతులకు లోబడి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించరాదని, విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని,మండపాల వద్ద నిర్వాహకులు 24/7 అందుబాటులో ఉండాలని,మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,పోలీస్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ,పెట్రో కార్,బ్లూ క్లోట్స్ సిబ్బంది,అధికారులు, 24/7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు.భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని,ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా,కించపరిచే విధంగా,లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పాల్గొన్నారు.

## రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్.**




ఏటూరునాగారం సెప్టెంబర్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్,ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు.ఏటూరు నాగారం. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకుప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ తెలియజేశారు.ఇందుమూలంగా ఎస్సై తాజుద్దీన్ ఏటూర్ నాగారం ప్రజలకుతెలియజేస్తూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని వాగులు దాటే ప్రయత్నంఅసలుచేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లకూడదని తడిదనం వల్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని ఎస్సై తాజుద్దీన్ తెలియజేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నన్ను ఆదుకుని, తగిన గుర్తింపును ఇవ్వాలి

**- 32 సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నాను.**

**- గత 16 సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటుతూ నాటిన మొక్కలకు నీరు పోస్తూ బ్రతికిస్తున్నాను.**

**- ఇప్పటివరకు 16 లక్షల మొక్కలు నాటాను.**

**- ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతర సహకారంతో నా వంతు కృషి చేస్తున్నాను.**

**- పాఠ్యపుస్తకాలలో అశోకుని గురించి చదివిన తర్వాత రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటాలని అప్పటినుంచి నిర్ణయించుకుని నా వంతు కృషి చేస్తున్నాను.**

**- యస్.టీ.జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కలిసిన విజ్ఞాపన పత్రం అందించిన**

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి వన ప్రేమికుడు దైద వెంకన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ఇందిరానగర్ కాలనీ చెందిన దైద వెంకన్న 1992 నుంచి వన ప్రేమికుడిగా తన సేవలను అందిస్తున్నానని నేను 7వ తరగతి చదువుతున్నపుడు మా స్కూల్ మాస్టారు నాకు ఐదు మొక్కలు ఇచ్చి వీటిని బ్రతికిస్తే 500 బహుమతిగా ఇస్తామని చెప్పారు.వాటిని బ్రతికించాను.పాఠ్య పుస్తకాల్లో అశోకుని గురించి చదివిన తరువాత రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటాలని అప్పటి నుంచే సమాజానికి నా వంతుగా కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నాను.అందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం చేసి 32 సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలందిస్తూ గత 16 సంవత్సరాలు పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతూ,నాటిన మొక్కలకు నీరుపోస్తూబ్రతికిస్తున్నాను.ఇప్పటి వరకు 16 లక్షల మొక్కలు నాటను.దీనికే అంకితమైన నాకు ప్రభుత్వం నుండి ఏదైనా లోను గాని,నివసించడానికి ఒక ఇల్లు, కుటుంబ పోషణకు పించన్,తన పిల్లలకి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని దైద వెంకన్న తండ్రి రామచంద్రయ్య లేట్,ఇందిరానగర్ 24 వార్డు మహబూబాబాద్ లో ప్రజాహృదయం స్వచ్ఛంధ సేవా సంస్థను స్థాపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతల సహకారంతో నావంతు కృషి చేశాను.మూఢ నమ్మకాలనిర్మూలనకై,భూగర్భ జలాలను రక్షించుకోవడం కోసం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలునిర్మించుకోవాలని,ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ప్రచారం చేస్తూ,ప్రజలను,విద్యార్థులను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించాను.2015 నుండి తెలంగాణ జీవవైవిధ్య కమిటి సభ్యుడిగాఎన్నికై నేటికీ కొనసాగుతున్న అలాగే 2015 తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య మండలి వారు ప్రభుత్వ ఖర్చులతో నన్ను కేరళ టూర్ కి పంపించారు.అక్కడ కొన్ని మొక్కల గురించి తెలుసుకున్నాను.తిరిగి 2023లో తెలంగాణ జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో అరుకు పంపించడంతో అక్కడ ఎన్నో ఆయుర్వేద ఔషధ మొక్కల గురించి తెలుసుకున్నాను.అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం గత 16 సంవత్సరాలుగా హరిత హర కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారులను,విద్యార్థులను ప్రజలను భాగస్వాములను చేసిమంత్రులు,ఎంపీ,ఎంఎల్ఏ,ఎనిమిది మంది కలెక్టర్లు,ఇద్దరు ఎస్పీ లు, డి.ఎస్.పి లు,అలాగే సిరిసిల్ల కలెక్టర్ కృష్ణ భాస్కర్ సార్ పద్మశ్రీ వనజీవి రామయ్య గార్లతో కలసి మొక్కలు నాటాను. కలెక్టర్ కృష్ణ భాస్కర్ నన్ను సన్మానించారు.180 రోజులు ఒక దీక్ష తీసుకొని మొక్కలు నాటాను. దీని సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య ని మహబూబాబాద్ కు తీసుకొచ్చి వారితో మొక్కలు నాటించాను.అలాగే వారితో కలిసి చాలా జిల్లాలు తిరిగాను."ఫోను కొట్టు మొక్కలు పట్టు". "రాఖీ కట్టు మొక్కలు పట్టు". బుట్టలో మొక్కలు పెట్టుకొని మొక్క లొయమ్మ మొక్కలు అనుకుంటూ ప్రచారం చేస్తూ.ఉదయాన్నే డప్పు చాటింపులతో ప్రచారం చేశాను.దాతల సహకారంతో%శ్రీ% ఒక వాహనాన్ని పెట్టి ఉదయం 6 గంటలకే నర్సరీలకు వెళ్లి మొక్కలు నేనే ఎక్కించుకొని నేనే దించుకొని ఇంటింటికి వెళ్లి పంపిణీచేశాను.మహబూబాబాద్ జిల్లానే కాకుండా ఖమ్మం,నల్గొండ, సూర్యాపేట,వరంగల్,పెద్దపల్లి జిల్లాలో కూడా మొక్కలు నాటను.ఇప్పటి వరకు16 లక్షలకు పైగా మొక్కలు నాటాను,ఒకే రోజు లక్ష మొక్కలు నాటీ,ఇప్పుడు నేను నాటిన మొక్కలు వృక్షాలు అయినాయి,నా కార్యక్రమాలను గుర్తించిన అప్పటి కలెక్టర్ శివలింగయ్య, కృష్ణ గౌడ్ కృషితో 15 ఆగష్టు 2018లో మంత్రి అజ్మీరా చందూలాల్,ఇద్దరు కలెక్టర్లు, గార్ల చేతుల మీదగా హరిత మిత్ర అవార్డు తో పాటు,లక్ష రూపాయల రివార్డ బహుమతిగా ఇచ్చారు.ఈ డబ్బులు కూడా మొక్కల కోసమే ఖర్చు పెట్టాను.నేను ఇప్పటి వరకు పొందిన అవార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అవార్డులుఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర బయోడైవర్శిటీ 6 అవార్డులు ఇచ్చారు.కడియం శ్రీహరి 2 సార్లు సన్మానించారు.గవర్నర్ రంగరాజన్.అటవీ శాఖ మంత్రి జోగు రామన్న చేతుల మీదగా తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య కమిటీ సభ్యుడిగా బెస్ట్ అవార్డు అందుకున్నాను.స్పీకర్ మధుసూదనచారి చేతుల మీదగా ఉత్తమ అవార్డు ఇచ్చారు.మహబూబాబాద్ మున్సిపల్ జీవ వైవిధ్య కమిటి సభ్యుడిగా మున్సిపల్ పర్యావరణ ప్రచార కార్యకర్తగా20సంవత్సరాలుగా కొనసాగుతున్నను.డిల్లి బృందం మహబూబాబాద్ కు వచ్చిపుడు నాసేవలను గుర్తించి మున్సిపల్ బ్రాండ్ అంబాసిడర్ సర్టిఫికెట్ ఇచ్చారు.నేను ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని రాబోయే భావితరాల కోసం నా జీవితం అంకితం చేసి కృషి చేస్తున్నాను.ఒక5సంవత్సరాలు దాతల సహకారంతో గడిచింది.నాకు ఇద్దరు ఆడపిల్లలు.ఒక అబ్బాయి.ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా నా ముగ్గురి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనేచదివిస్తున్నాను.తమరు మంచి మనసుతో నా కార్యక్రమాల పైల్ ను పరిశీలించి నేను నా కుటుంబం బ్రతుకుటకు నాకు ఏదైనా లోనూ ఇప్పించి.నాకు వుండడానికి ఒక ఇల్లు.పించినీ ఇచ్చి నన్ను అదుకునట్లు అయితే నా తుది శ్వాస ఉన్నంత వరకు రాబోయే భావితరాల కోసం మొక్కలు. నాటుతూ పర్యావరణాన్ని రక్షిస్తానని హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు.

## మా ఊపిరి తీయకండి...! మమ్మల్ని కాపాడండి...



రామగుండం సెప్టెంబర్ 8, నిజం న్యూస్.తేదీ:06-09-2024, శుక్రవారం.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ %ళ% ఆర్ ఎఫ్ సి ఎల్%రి% కంపెనీ నుండి విషపు కెమికల్ నీరు విడుదల చేయడంతో,రామగుండం కార్పొరేషన్ లోని 35,12,13 డివిజన్లో విఠల్ నగర్ ప్రజలు అస్వస్థత గురయ్యారు,కళ్ళల్లో మంట మరియు దగ్గులు రావడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందడంతో,స్థానిక యువకులు ధర్మ సమాజ్ పార్టీ డీ ఎస్ పి జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ కి సమాచారం ఇవ్వడంతో,వారు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకొని,ప్రభుత్వ అధికార యంత్రాంగానికి మరియు జిల్లా పరిపాలన అధికారి దాసరి శ్రీనివాస్ కి సమాచారం అందించి, పెద్దపల్లి జిల్లా పర్యావరణ శాఖ అధికారి భిక్షపతి కి ఫోన్ చేసి సమాచారం జరిగింది.అనంతరం జిల్లా పర్యావరణ శాఖ అధికారి భిక్షపతి మాట్లాడుతూ.. తక్షణమే చర్యలు తీసుకుంటానని మాట ఇవ్వడం జరిగింది. మరియు ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ అడ్మిన్ కి మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది.అనంతరం ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి వస్తున్న విషపు నీరు ఆ నీరు నుండి వస్తున్న దుర్వాసన పై కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ..కాలనీ వాసులతో కలిసి ఆర్ఎఫ్ సీ ఎల్ విషపు నీరుని బాటిల్లో సేకరించారు.ఆ విషయం నీరుని పర్యావరణ శాఖ కి అందజేస్తామని తెలియజేయడం జరిగింది.మరియు పర్యావరణ శాఖ వారు కూడా విషపు నీటిని సేకరించి.స్థానికులు సేకరించిన నీరుని, పర్యావరణ శాఖ వారు సేకరించి నీరుని జాతీయ పర్యావరణ శాఖ కి మరియు రాష్ట్ర పర్యావరణ శాఖ కి పంపించి,ఆ నీరులో ఎంత మోతాదులో విషపు కెమికల్ పదార్థాలు ఉన్నాయో జిల్లా పర్యావరణ శాఖ వారు తెలియజేయాలని మరియు తక్షణమే ఆర్ ఎఫ్ సి ఎల్ పై కేసు నమోదు చేసి,తక్షణమే చర్యలు తీసుకోవాలని జాతీయ పర్యావరణ శాఖ ను మరియు రాష్ట్ర పర్యావరణ శాఖ ను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమ సంఘటన స్థలం లో..ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్, మరియు కాలనీవాసులు కావంపల్లి సమయ్య మహారాజ్,కుర్రె ఓదెలు, కావంపల్లి సంపత్, మహారాజ్,కంపెల్లి కొమురయ్య,మీసాల రమేష్,సిర్రా రాజు మరియు కాలనీ మహిళలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



రామగుండం సెప్టెంబర్ 8,నిజం న్యూస్. రామగుండంఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో..మాజీ ఎమ్మెల్యే సోమవారపు సత్యనారాయణ అనుచరులు సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా..కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగస్వామి,కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ,సో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహంకాళి,కాంగ్రెస్ పార్టీ గోదావరి ఖని పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్,బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాచలం,ఎస్సీ సెల్ 2 డివిజన్ అధ్యక్షులు అల్లిశంకర్,స్వామిఎండి అజీమ్ చంద్రశేఖర్ గౌడ్,వీర లింగం,జూలూరి అశోక్, దుర్గయ్య సతీష్, కుమార్,కలీం శ్రీనివాస్, శరత్ కుమార్, రామారావు శివ, రంజిత్ కుమార్,దినేష్, జబ్బర్,తదితరులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## వివిధ డివిజన్లలలో.. నెలకొల్పిన వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే





రామగుండం సెప్టెంబర్ 8, నిజం న్యూస్. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్లలలో.. వినాయక చవితి ని పురస్కరించుకొని, గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు కాలనీవాసులు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డివిజన్లో పర్యటిస్తూ..పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ గణేష్ మహారాజుని వేడుకున్నారు. కార్యక్రమంలో భక్తులు, కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా.. అలెర్ట్... అలెర్ట్...

**- మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షపాతం నమోదు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**- రాష్ట్ర వాతావరణ శాఖ తెలిపినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాల.**

**- అత్యవసరమైతే తప్ప బయటకు రాకండి.**

**- ప్రయాణాలు మానుకోవడం మంచిది.**

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్) వాతావరణ శాఖ మహబూబాబాద్ జిల్లా లో భారీ వర్షపాతాన్ని వాతావరణ శాఖ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమతంగా ఉండాలని, వీలైనంత వరకు ప్రయాణాలు మానుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని తెలిపిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.జిల్లా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు వాగులు వంకలు పరిస్థితిని పర్యవేశిస్తూనే ఉన్నారు.ఎటువంటి వదంతులు నమ్మవద్దు అని అన్నారు.వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు.వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి.వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది.కావున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలి.జిల్లా అధికార యంత్రాంగం సూచించిన సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకుసహకరించాలి.ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే దయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలువినియోగించుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.**
**- ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవటంతో ఆగ్రహం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గురుకులంలో విద్యార్థుల స్థితిగతులను గురించి ఆరా తీసేందుకు గురుకులం సందర్శించారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ గురుకులంలో అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, తరగతి గదులు, విశ్రాంతి గదులను పరిశీలించారు. భోజన మెనూ గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టకా మరో మారు వస్తానని, విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తామన్నారు.

## బయ్యారం చెరువు తెగినట్టు వస్తున్న వదంతులను నమ్మకండి

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు నిండి ప్రవహిస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ప్రజలను సూచిస్తున్నారు.బయ్యారం చెరువు తెగి ప్రవహిస్తుందని వస్తున్న వదంతులు నమ్మకండి. ప్రస్తుతానికి బయ్యారం చెరువు పరిమితిలోనే ప్రవహిస్తుంది. మహబూబాబాద్ జిల్లా అధికారులు ప్రస్తుతం వాగులు వంకలుప్రవాహాన్నిఎప్పటికప్పుడు ప్రవ్యవేక్షిస్తున్నారు. కావున జిల్లా ప్రజలు అధికారికంగా ప్రకటన చేసేవరకు ఎటువంటి వదంతులు నమ్మకూడదు. మరియు వాట్స్ అప్ గ్రూప్ లో వస్తున్న సమాచారాన్ని నిజానిజాలు తెలుసుకోకుండా పంపకూడదు.

## నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్)నేడు (సెప్టెంబర్ 9న) సోమవారం రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో జిల్లాస్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించేందుకు గాను మండలాలకు ప్రత్యేక అధికారులుగానియమించినందున, వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో భారీ వానలు పడే అవకాశం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి, ప్రజావాణి దరఖాస్తులతో ఈ సోమవారం కలెక్టర్ కార్యాలయమునకు రావొద్దని, వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## వరద బాధితులకు ఆహారం పంపిణి




గార్ల, సెప్టెంబర్ 8, నిజం న్యూస్:- ఇల్లందు శాసనసభ్యులు జనహృదయనేత కోరం కనకయ్య జన్మదిన సందర్భంగా గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని పంపింగ్ వెల్ ఏరియాలో ఉన్న పెద్దమ్మతల్లి ఏరియా, బొక్కల గడ్డ, ప్రకాష్ నగర్, ఏరియాలలో ఉన్న సుమారు 250 మందికిపైగా బిర్యానీ, పాకెట్లు, వాటర్ బాటిల్స్, పండ్లు వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగినది. జన్మదిన సందర్భంగా, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రజలకు మంచి పాలన అందించాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు, పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాషా, రామారావు, ప్రవీణ్, బుఖ్య నాగేశ్వరరావు, కోళ కుమార్, రామ్ సింగ్, సుందర్, అశోక్, భూక్యా బాబులాల్ పారా శ్రీశైలం పసుపులేటి నాగార్జున పిల్లలమరి వీరస్వామి అందాల రాజీవ్ రాము రిత్విక్ రమేష్ నవీన్ కృష్ణ నరేందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఐజేయు తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు





**- జర్నలిస్ట్ ల సంక్షేమమే తన.. ఆశగా.. శ్వాసగా పోరాడుతున్న ఉద్యమసారథి.**
**- టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్. శ్రీనివాస్.**

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 08:ఐజేయు జాతీయఅద్యక్షులు,తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి ఆలయంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనిట్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి టియుడబ్ల్యూజే (ఐజేయు) వేడుకలను ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా జిల్లాఅద్యక్షులు మాట్లాడుతూ...జర్నలిస్ట్ ల ఆశాజ్యోతి,అలుపెరుగని పోరాటయోదుడు,అవిశ్రాంత నాయకుడు, నిరంతరం పరుగులు పెట్టే జర్నలిస్ట్ ల గొంతుక ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్లు సహదేవ్, కురవి మండలఅద్యక్ష, ప్రధానకార్యదర్శులు గుంటి సురేష్, ప్రమోద్ నాయక్,ఉపాద్యక్షుడు గండమాల రోషయ్య, సీరోలు మండలప్రధానకార్యదర్శి మద్ది వీరన్న, సంఘం నాయకులు కే.శ్రీనివాస్,పిడమర్తి ఉపేందర్,గిరి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో బరువు తక్కువ ఉన్న పిల్లల గురించి ప్రత్యేక శ్రద్ధ...

**- అంగన్వాడి సెంటర్ లో పోషక ఆహార విలువల గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు.**



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 08:కురవి మండల కేంద్రంలో 2,3అంగన్వాడీ సెంటర్లో సెప్టెంబర్ లో చిన్నపిల్లలకు పోషక విలువల గురించి శుక్రవారం అంగన్వాడి సెంటర్లోని పిల్లల తల్లిదండ్రులకు దాడిగల అరుణ అవగాహన కల్పించడం జరిగింది.పిల్లలు మరియు తల్లుల తో పోషకాహార విలువల గురించి చెప్పడం జరిగింది.,క్షామ పిల్లలు అంటే ఆహార లోపం ఉన్న పిల్లలలో బరువు తక్కువ ఉన్న పిల్లలు వాళ్ళ గ్రీటింగ్ అనేది తెలపడం జరుగుతుందన్నారు.బరువు తక్కువ ఉన్న పిల్లలను క్షమా పిల్లలు అంటారు వీరిలో ఆహార లోపం ఉండడం వలన బరువు అనేది తక్కువగా ఉంటారు.పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఎటువంటి పదార్థాలు ఎటువంటి ఆహారం పెడితే బలవర్ధకమైనవిగా ఉంటాయీా అనే దాని గురించి అంగన్వాడీ లో చెప్పడం చెప్పబడుతుందని ఆమె అన్నారు.బాలామృతం పెట్టడం మరియు బాలలందరం బాలమృతం అనేది ఆహార లోపాలను మారుస్తుంది అని అన్నారు.ఆకలి పరీక్ష చేపిస్తే లోపం తెలిసే తల్లిదండ్రులు వాళ్ళకి ఆకలి వేస్తుందా లేదా అనే విషయంలో ఆలోచించాలి.అంగన్వాడిలో మాత్రమే పోషకాహార విలువలు ఉన్న ఆహారం దొరుకుతుందన్నారు.ప్రతి రోజు ఆకు కూరలో పప్పులు,గుడ్లు బాలామృతం మరియు ఆహార లోపం ఉన్న పిల్లల దృష్టిలో ఉంచుకొని వీళ్ళు అనేకమైన ఆహారాలను అంగన్వాడీ లో పెట్టడం జరుగుతుంది ఆమె అన్నారు.సెప్టెంబర్ నెలలో రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వర్తిస్తూ అంగన్వాడీలో పోషకాహార లోపాల గురించి క్షామ పిల్లల గురించి గర్భిణీ స్త్రీల గురించి కూడా చెప్పడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల దృష్టిలో ఉంచుకొని వాళ్ళకి ఎటువంటి ఆహారాన్ని పెట్టాలి అనేది కూడా వాళ్లకి సరైన పద్ధతిలో పెట్టాలి అలాగే బాలామృతాన్ని కూడా పెట్టాలి బాలామృతం యొక్క ప్రాధాన్య చెప్పడం దాని యొక్క లాభాలు వాటిలోని పోషకబలాన్ని చేకూర్చే విధంగా అన్ని రకాలుగా బాలమృతం లో ఉన్నాయన్నారు.కురవి సెక్టార్ సూపర్వైజర్ రమణ రెడ్డి సెప్టెంబర్ మొత్తం అంగన్వాడీ లో పోషక విలువల గురించి గర్భి స్త్రీల గురించి సీమంతుల గురించి,పిల్లలు గురించి బాలమ్రృతం గురించి కూడా ఈ సెప్టెంబర్ నెలలో రోజుకు ఒక కార్యక్రమం ఉంటుందని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భద్రకాళి,అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఎన్నిక




ఏటూరునాగారం సెప్టెంబర్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లామహాసభలుఏటూరునాగారం లోని గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన మేడారం, తాడ్వాయి అడవుల మహా ప్రళయం గురించి ప్రధాన వక్త గా విచ్చేసిన రిటైర్డ్ డిఎఫ్ఓ కె. పురుషోత్తం విద్యార్థులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. తదనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు, జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా డా.కలకొట్ల నరేష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షులుగా కొయ్యడ మల్లయ్య , ఉపాధ్యక్షులుగా జనగాం బాబురావు,ప్రధాన కార్యదర్శిగా గడ్డి శ్రీనివాస్, అనుబంధ విభాగలైన ఆరోగ్యం విభాగం :మునిగాలా రాకేష్,సామాజిక న్యాయ విభాగం :కె . నరేష్,మహిళా సమతా విభాగం :యమున,చెకుముకి కన్వినర్ : పీ. నాగరాజు,మీడియా ఇంచార్జ్ :గంపల. శివ లను ఎన్నికల పరిశీలకులు కె.బి.ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు , కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ ఎన్నికల అనంతరం మాట్లాడుతూ వారి ఎన్నిక పట్ల హార్షం వ్యక్తం చేస్తూ ప్రజలలో శాస్త్రియ దృక్పథం పెంచి మూఢ నమ్మకాల పట్ల అవగాహనా కల్పిస్తామని అలాగేరాష్ట్రకమిటీకి,సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఐ. నాగేశ్వర్ రావ్, రేలా విజయ్, వివిధ సంఘాల నాయకులు పోడేం సమ్మయ్య వాసుదేవ రెడ్డి, నర్సింహా, శివ, కిరణ్ ఇంతియాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బృందాల చేత వరద ప్రభావితగ్రామాలు,తండాలలో ఇంటింటి సర్వే

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు,**
**- దెబ్బతిన్న గృహ, ఆస్తి, ప్రాణ, పంట తదితర నష్టాల వివరాల సేకరణ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్)జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహ, ఆస్తి, ప్రాణ, పంట, తదితర నష్టం వివరాలను, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాల చేత వరద ప్రభావిత గ్రామాలు, తండాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు .అట్టి సర్వే వివరాలను ఆదివారం సెలవు దినం అయినప్పటికీ విధులు నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిపాలన విభాగంలో నమోదు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది.మండలాల ప్రత్యేక అధికారులు గ్రామాల వారీగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ, వారికి కావలసిన వసతుల కల్పన వైద్యం, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు, వాటి వివరాలు జిల్లా కలెక్టర్ నిత్యం పర్యవేక్షిస్తూ తగు సూచనలు ఆదేశాలు టెలికాన్ఫెన్సులు తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలని కలెక్టర్ అన్నారు,

## పిసిసి అధ్యక్షులు నియామకం పట్ల గార్ల మండల కాంగ్రెస్ సంబరాలు



గార్ల, సెప్టెంబర్ 7, నిజం న్యూస్:- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కమిటీ తరుపున అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశం లో సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య, గుండా వెంకట్ రెడ్డి శ్రీమతి శంసాద్ బేగం, మాలోత్ వెంకట్ లాల్ జాతీయ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు, మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గార్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని వారన్నారు, అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్లో స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అర్జున, కొనతం సత్యనారాయణ రెడ్డి, ఆదేపు వెంకటేశ్వర్లు, బానోత్ హతిరం నాయక్, జర్పుల పృధ్వీరాజ్ నాయక్, పిల్లలమర్రి వీరస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా తదితర నాయకులు కార్యకర్తలు ఈ వేడుకలలో పాల్గొన్నారు,

## కన్న తండ్రి కి తన నానమ్మకు తలగోరి పెట్టిన మనుమడు



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 08: తన తండ్రి మరణ శ్లోకం మరువకముందే తన నానమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబంలో ఇటీవల ఆ బాలుని తండ్రి మరణించిన ఘటన మరువకముందే తన నానమ్మ మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.కురవి గ్రామానికి చెందిన గుడిమల్ల మల్లమ్మ మరణించడంతో ఆ బాలుడు తరుణ్ తన నానమ్మకు తలగోరి పెట్టి దాన సంస్కారాలు చేశారు. గత 20 రోజుల క్రితం బాలుని తండ్రి గుడిమల్ల భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద ఆకుటుంబాన్ని పలువురు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఉన్న ఒక్క కుమారుడు భద్రయ్య మరణం జీర్ణించుకోలేక తల్లి మల్లమ్మ మంచాన పడింది. ఆదివారం ఆమె మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. గ్రామస్తులు ఆ కుటుంబ సభ్యుల శ్లోకాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి దగ్గర ఉండి బాలునితో దహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు పాల్గొని కడదాకా ఆ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ నునావత్ రమేష్



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 08 (నిజం చెబుతాం) గూడూర్ గ్రామపంచాయతి పరిదిలోని చంద్రుగూడేం లొని నిరు పేద కుటుంబ వాసులు మహ్మద్.ఆజీజ్ మరియ షేక్.పాష లు అనారోగ్యంతో చనిపోగా అక్కడికి వేళ్ళి పార్థివ దేహాలకు నివాళి అర్పించి దహన సంస్కారాలకు వారి ఇరువురు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజి సర్పంచ్ నునవాత్ రమేష్ నాయక్ మరియు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు హెచ్ శివ మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ ధరావత్ మంజ మూడు మహేష్ గౌరవ రమేష్ బానోత్ మోహన్ కుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వొకేషనల్ టీచర్స్ యూనియన్ ఆర్థిక సహాయం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, (నిజం న్యూస్) ఇటీవల తుఫాన్ ప్రభావం తో బారి వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా లోని మున్నేరు వాగు ఉప్పొంగడం తో వాగు పరివహా ప్రాంతంలో లో ఉన్న ఇల్లులు నిట మునగడం జరిగింది. అందులో తెలంగాణ మోడల్ స్కూల్ కేసముద్రం కి చెందిన వొకేషనల్ టీచర్ అరుణ మేడం నివసిస్తున్న నివాసం పూర్తిగా నిట మునగడం తో వారు ఆర్థికంగా నిరాశ్రయులయ్యారు అని విషయం తెలుసుకొని మన యూనియన్ తరుపున వారికి నిత్యావసర వస్తువులు కొంత ఆర్థిక సహాయం, మొత్తం 21000/- రూపాయలు యూనియన్ తరుపున ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వొకేషనల్ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఇంజం శివకుమార్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డీ, ఇస్మాయిల్, వినోద్, పాల్గొనడం జరిగింది

## వరుస దొంగతనాలను ఛేదించిన పోలీసులు

**- నిందితులు అరెస్టు రిమాండ్ కు తరలింపు.**
**- ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్.**

ఏటూరునాగారం సెప్టెంబర్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మండలంలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతుండడంతో. దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ చౌక చక్యంగా ప్రతిరోజు నిత్యం రాత్రులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు ఇంటి యజమానులు మీ యొక్కవ్యాపారసముదాయాల ముందు మీ ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇట్టి ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారుదొంగతనాలకు పాల్పడిన వారి వివరాలు వెల్లడించారుతేదీ 24-08-2024 6జున ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో ప్రధాని పూజారి బాను ప్రకాష్ శర్మ .సాయి బాబా దేవాలయ%శీ%-లో హుండి దొంగతనం జరిగిందని ఫిర్యాదు ఇవ్వగా తేదీ:-05-09-2014 రోజున ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ తన సిబ్బందితో ఏటూరు నాగారం ఏరియాలో సాయంత్రం 05:00 గంటలకు వాహనాలు తనిఖీ చేయుచుండగా అక్కడ ఒక వ్యక్తి అనుమానస్పదంగా తచ్చాడుతూ ఉండగా అతడిని అదుపులోకి తీసుకొని ఎస్సై తాజుద్దీన్ గారు విచారించగా అతని పేరు నునమ%శీ%తుల గాలయ్య తిమ్మంపేట గ్రామం మంగపేట మండల గ్రామస్తుడు. ఏటూరు నాగారం సాయిబాబా దేవాలయంలో. దొంగతనం చేసినది నేనేనని అతడు నేరాన్ని ఒప్పుకొన్నాడు మరియు కమలాపూర్ లోని సాయిబాబా దేవాలయ%శీ% హనుమాన్ దేవాలయంలో దొంగతనం చేసింది నేనేనని చెప్పగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించ్చనైనది. అన్నారు మరియుతేది 03-09-2024 రోజున ఏటూరానాగారం గ్రామనికి చెందిన గంపల లక్షి . ఆమె కూతురు గద్దల సృజన ఇద్దరు రాత్రి) 3:00 గంటల సమయంలోఅనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు రాత్రి సమయంలో గ్యాస్ సిలండర్స్ ని దొంగతనం చేస్తున్నారని ఒప్పుకున్నారూ. పిర్యాదు చేన్న గణపతి ఇంట్లో 2 గ్యాస్ సిలిండర్స్ పొయినవి. లింగం లక్ష్మి నర్సింహరావు ఇంట్లో 1 గ్యాస్సిలిండర్పొంగలించినారు వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కోకో రాష్ట్రస్థాయికి ఎన్నికైన ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు




ఏటూరునాగారం సెప్టెంబర్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ఏటూరునాగారం మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి ఆశ్రమ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు జేఎన్ఎస్ స్టేడియంలో జరిగినటువంటి ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కోకో లోరాష్ట్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన మాసయ్య రవి చింటూ ఉమేష్ విద్యార్థులను, పి ఈ టీ వెంకటేశ్వర్లు అభినందించిన ఆశ్రమశాలప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో హెల్త్ కాంప్



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 8, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఆదివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్, అధ్యక్షుడు మొహమ్మద్ హామీద్, అపోలో దయాగ్నస్టిక్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో సారంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఫ్రీ మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఏర్పాటు చేయబడిన హెల్త్ కాంప్ లో దాదాపు 50 మంది వరకు షుగర్, కొలెస్ట్రాల్ ఫ్రీ చెకప్ చేయించు కున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హామీద్, హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ హనీఫ్, గుగ్గిల శరత్, గుగ్గిల భూమేష్, కోళ బాలయ్య, గుగ్గిల బాలయ్య, రమేష్, ఆంజనేయులు, అపోలో దయాగోస్టిక్ నిర్వాహకులు కూసం రాజు, టి నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజీసీసీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సిరిసిల్ల,సెప్టెంబర్ 8(నిజం చెపుతాం) సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజీసీసీ సభ్యులయిన కొండికొప్పుల రవి, తడుకల సురేష్ లు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రవి, సురేష్ లకు ఆదివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్(బిజీసీసీ) ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జంగిటి మధు,బూర సుమన్, దూస మధు, మారుపాక రాజు, కోటగిరి లక్ష్మణ్, పారుపెల్లి రవికుమార్, ఓరుగంటి చంద్రం, పెద్దురి నాగరాజు, శ్యామ్, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బోరు బావి నుండి బయటకు వస్తున్న నీరు....



లోకేశ్వరం, సెప్టెంబర్ 8(నిజం చెబుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామానికి చెందిన రైతు తౌడు చరణ్ బోరు బావి నుండి నీరు బయటకు వస్తున్నాయి. అది చూసిన గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. చరణ్ మాట్లాడుతూ.... గత వారం రోజుల్లో పడిన వర్షంకు భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగాయని అందువల్లనే బోరుబావి నుండి నీరు బయటకు వస్తుందని అన్నారు. గత వారం రోజుల నుండి కురిసిన మోస్తారు వర్షాలకు నదులు, కుంటలు నిండు కుండల కనిపిస్తున్నాయి.

## శ్రీ నాగులమ్మ ఆలయం లో కొత్తల పండుగ





ఏటూరునాగారం(మంగపేట) సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ప్రతి యేటా పుబ్బ కార్తె లో నిర్వహించడంఆనవాయితీవందల సంఖ్యలో పాల్గొన్న ఆదివాసీలు ,భక్తులుఅలరించిన ఆదివాసీ నృత్యాలు
మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి పూజారులు, వడ్డెలు "కొత్తల పండగ" ను ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఆదివారం నాడు ఘనం గా నిర్వహించారు. ప్రతి యేటా "పుబ్బ కార్తే " లో నిర్వహించడం ఆనవాయితీ గా వొస్తుంది. ఈ కార్యక్రమాల్లో భాగం గా శ్రీ నాగులమ్మ అమ్మవారిగద్దెలను,అడారాలను శుద్ధి చేసి,పసుపు కుంకుమ లతో అలంకరించారు. అనంతరంసామలు ,కొర్రలు ,మొక్కజొన్న లతో పరమాన్నం వండి శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ఇంటి నుండి ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ నాగులమ్మ ఏల్పు జెండాలతో తీసుకు వొచ్చి నాగులమ్మ అమ్మవారికి నైవేద్యంసమర్పించారు.వాటితో పాటు గా కొత్తగా పండిన కూరగాయలను అమ్మవారి గద్దెపై పెట్టి పూజలు నిర్వహించారు. కొత్తల పండగలో ముఖ్యమైన ఘట్టం "యెన్ను కట్టడం" .ఇందులో భాగం గా పొట్ట దశ లో ఉన్న వరి ,మొక్కజొన్న,సామలు, కొర్రలుమొక్కజొన్న ,గోంగూరవాటితో పాటు గా మద్ది,పాల మండలతో దండ గా చేసి శ్రీ నాగులమ్మ గద్దె మీద ఉన్న స్తంభానికి ,అదేవిధం గా ఆలయ ప్రాంగణం లో ఉన్న పగిడిద్దరాజు,ఘడికమారాజు,ఎర్రమ్మ ,సమ్మక్క,సారలమ్మ గద్దెల మీద ప్రతిష్టించిన స్తంభాలకు పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు జరిపి యెన్ను కడతారు.శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలతో డోలు వాయిద్యాల నడుమ జాగారం నిర్వహించారు. ఆదివాసీ భక్తులు పంటలు సమృద్ధిగా పండాలని,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమాలను బాడిశ రామకృష్ణ స్వామి ఆధ్వర్యం లో నిర్వహించగా పూజారులు ,వడ్డెలు సోడి సత్యం ,కుర్సం పుల్లయ్య,కోర్స శ్రీ కాంత్,మూయబోయిన శివ,కుర్సంనాగసాంబయ్య,తుర్స చిన్నబ్బాయి,కట్టం సమ్మక్క,సోడి శ్రీను కులపెద్దలు కుర్సం విష్ణు మూర్తి,కోర్స సమ్మక్క,కోర్సముసలయ్య,కుర్సం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ గుడి మాదే ఫౌండర్లు మేమే మా ఇష్టం



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8 నిజం న్యూస్ మహబూబాబాద్ పట్టణ పరిధిలో మార్కండేయ శివాలయంలో పద్మశాలి దేవాలయకమిటీ సమావేశం....మహబూబాబాద్ మార్కండేయ శివాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీకి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడమైనది కమిటీ ముఖ్య ఉద్దేశం రెండు సంవత్సరాలకు ఒకసారి కమిటీని మార్చడం జరుగుతుంది, కానీ రెండు సంవత్సరాల సమయం ముగిసి ఆరు నెలలు అవుతున్న పద్మశాలి కుల సంఘానికి గాని కమిటీ సభ్యులు కానీ ఎలాంటి తీర్మానం లేకుండానే వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు, కమిటీ సభ్యులు కుల సంఘ సభ్యులు ముక్త కంఠం తోటి పాత కమిటీ రాజీనామా చేయాలి నూతన కమిటీ ఎన్నిక జరగాలి అని కోరారు, ఈ కమిటీ అభివృద్ధి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ వేముల వెంకన్న మాట్లాడుతూ పద్మశాలి అందర్నీ ఒకటి చేస్తూ అందరికి సభ్యత్వం కనీస రుసంతోటే ఇవ్వాలని మహబూబాద్ జిల్లా అయిన సందర్భంగా.. గత 25 సంవత్సరాల నుండి దేవాలయం కోసం కృషి చేసిన పూర్వ అధ్యక్షులు కమిటీ సభ్యులు అందరిని గౌరవిస్తూనే ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నూతన కమిటీ నిర్మాణం జరగాలని కోరారు... ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేవాలయ సేవ ట్రస్టు ను ఏర్పాటు చేసుకొని పద్మశాలి కులస్తులు ఒక్కతాటిపై నడవాలని అన్ని కుల సంఘాలతో సమానంగా ఆదర్శంగా ఉండాలని వారుప్రసంగించారు.... ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కమిటీ సభ్యులు కుల సంఘ సభ్యులు వందమంది వరకు పాల్గొని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు....త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ప్రగాఢంగా వ్యక్తం చేశారు.... అయినా మాజీ అధ్యక్షులు వాళ్ళ కమిటీ సభ్యులు వాళ్ళ సొంత నిర్ణయం ప్రకారమే నేను చేసుకుంటాం మీతో మాకు సంబంధం లేదు ఈ గుడి మాది మేమే ఫౌండర్లు మేము కష్టపడ్డాం ఇది మా సోము అంటూ హితో పలికారు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు కూర్చున్న ఇది ఒక పరిష్కారం నికి రాలేదు ఇది పరిష్కారం అయ్యేంతవరకు ఎలాంటి రిజిస్ట్రేషన్ సొసైటీ చేయవద్దని గుడి కమిటీ సభ్యులు కోరనైనది ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

## అబ్దుల్లాపూర్ లో మోక్ష కర్ర వినాయకుడు

**- రెండవసంవత్సరం లిపూజలందుకోనున్న మోక్షేశ్వరుడు**
**- పలు జిల్లాల నుండితరలిరానున్న భక్త జనం**



నిర్మల్ బ్యూరో ఆగష్టు 07 (నిజం చెబుతాం ప్రతినిధి ) ఆ గ్రామం పలు గ్రామాలకు ఆదర్శం గత రెండు దశాబ్దాల కాలం నాటి నుండి ఒకే ఒక వినాయకుని ప్రతిష్ఠించుకొని ఐక్యమత్యంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తూ పలు గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది ఆ గ్రామం గత సంవత్సరం మోక్ష కర్ర వినాయకుని ప్రతిష్ఠించుకొని జిల్లాలోని మంచి పేరు తెచ్చుకున్న ఆ గ్రామమే నిర్మల్ జిల్లాలోని లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామం గ్రామాభివృద్ధి కమిటీ మరియు మోక్ష గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం మోక్ష గణపతి ఉత్సవాలు మొదలై వరుసగా రెండో సంవత్సరం పూజలు అందుకుంటున్న మోక్షేశ్వరుడు ఆ గ్రామంలో కులమత బేధాలు లేకుండా కలిసికట్టుగా పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తూ వస్తుంది ఆ గ్రామం శనివారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలతో డప్పుల సప్పుల్ల తో మహిళల మంగళ హారతుల మధ్యవేద మంత్రోచ్చారణల తొ మోక్ష కర్ర వినాయకుడు తమ వ్యాసపీఠంపై కొలువుదీరిన శుభ సందర్భం ప్రతిరోజు ఉదయం సాయంత్రం మహిళల మంగళ హారతులతో భజన కార్యక్రమాలతో వేదమంత్రాచ్చారణాలతో పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

### కోరిన కోరికలు తీర్చిన మోక్ష కర్ర వినాయకుడు...

గత సంవత్సరం కొలువుదీరిన మోక్షకర్ర వినాయకుడు తమ భక్త జనానికి కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం అయ్యాడు ఎంతోమంది భక్తులు ముడుపులు కట్టి ఆ మోక్ష కర్ర వినాయకుని పై భారం వేసిన సంవత్సరంలోపే సంతాన, ఉద్యోగ మరియు వ్యాపార విషయాలలో కరుణించి మా మొక్కులు విజయవంతమైనందుకు మోక్ష కర్ర వినాయకునికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

### తండోపతండాలుగా తరలిరానున్న భక్తజనం ...

గత సంవత్సరం కొలువుదీరిన మోక్ష కర్ర వినాయకుని దర్శించుకోవడానికి నిజామాబాద్ జిల్లా నవీపేట్, నందిపేట్, బోధన్, ఆర్మూర్, పెర్కిట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, ఉట్నూర్, బొత్, భైంసా, బాసర, తానూర్ మండలాల నుండి భక్తులు కరవినాయకుని దర్శించుకోవడానికి వస్తున్నారు పలు గ్రామాలనుండి భజన బృందాలు సైతం కాలినడకన పాదయాత్ర చేస్తూ మోక్ష కర్ర వినాయకుని సన్నిధికి చేరుకుంటున్నారు ప్ర వేదమంత్రాచ్చారణాలతో పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు..

### కోరిన కోరికలు తీర్చిన మోక్ష కర్ర వినాయకుడు ...

గత సంవత్సరం కొలువుదీరిన మోక్షకర్ర వినాయకుడు తమ భక్త జనానికి కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం అయ్యాడు ఎంతోమంది భక్తులు ముడుపులు కట్టి ఆ మోక్ష కర్ర వినాయకుని పై భారం వేసిన సంవత్సరంలోపే సంతాన, ఉద్యోగ మరియు వ్యాపార విషయాలలో కరుణించి మా మొక్కులు విజయవంతమైనందుకు మోక్ష కర్ర వినాయకునికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

### తండోపతండాలుగా తరలిరానున్న భక్తజనం ..

గత సంవత్సరం కొలువుదీరిన మోక్ష కర్ర వినాయకుని దర్శించుకోవడానికి నిజామాబాద్ జిల్లా నవీపేట్, నందిపేట్, బోధన్, ఆర్మూర్, పెర్కిట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, ఉట్నూర్, బొత్, భైంసా, బాసర, తానూర్ మండలాల నుండి భక్తులు కరవినాయకుని దర్శించుకోవడానికి వస్తున్నారు పలు గ్రామాలనుండి భజన బృందాలు సైతం కాలినడకన పాదయాత్ర చేస్తూ మోక్ష కర్ర వినాయకుని సన్నిధికి చేరుకుంటున్నారు

### ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ..

మోక్షకర్ర వినాయకుని సన్నిధిలో వినాయకుని దర్శించుకున్న అనంతరం ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు

## రాజురాలో కూలిన ఇల్లును పరిశీలించిన ఆర్ఐ



లోకేశ్వరం, సెప్టెంబర్ 8( నిజం చెపుతాం) గత వారం రోజులగా లోకేశ్వరం మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రాజురా గ్రామనికి చెందిన రాజన్న ఇల్లు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న లోకేశ్వర మండల తహసిల్దార్ మోతీరాం ఆదేశాల మేరకు ఆర్ఐ లలిత ఆదివారం కూలిన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని ప్రభుత్వం నుండి సహాయం అందేల చూస్తామని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు మాజీ సర్పంచ్ ముత్తగౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 సునీల్ వాల్మీకి మాట్లాడుతూతెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కేసీఆర్ గారు తలపెట్టిన నవగ్రహ యాగం మీద హేళనగా ఎగతాళిగా మాట్లాడడం హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి.కేసీఆర్ గారు ఇదే వరకే తెలంగాణ రాష్ట్రం కొరకు, ప్రజా సంక్షేమం కొరకు ఎన్నో యాగాలు హెూమాలు నిర్వహించారు, ఇవి ఓర్వలేని బండి సంజయ్ గారు తన దురుసు నోటి తో వాటిని అవమానపరిచారు.కేసీఆర్ గారు తెలంగాణ లో యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి, రాష్ట్రం లో ఉన్న అన్ని గుడిలకు దీప ధూప నైవేద్యం అమాలు పరచి హిందుత్వాన్ని అండగా నిలిచారు.సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన బండి సంజయ్ కి, రేవంత్ కి ఇంకా కూడ బుద్ధి రాలేదు, చట్టాల పట్ల, న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం అవగాహన, గౌరవం లేని వారికి బీజేపీ కాంగ్రెస్ అధిష్టానాలు కేంద్ర మంత్రి పదవి, సీఎం పదవి ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారుకేంద్ర సహాయ మంత్రి గా ఉండి ఖమ్మంలో వరదలు వస్తె కనీసం హెలికాప్టర్లు పంపలేదు, ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయం ప్రకటించలేదు, కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు తమ చేత గాని తనన్ని, వైఫల్యాన్ని, వాటి నోటి దురుసు తో కేసీఆర్ మీద రుద్దాలని చూస్తున్నారు బండి సంజయ్ మరియు రేవంత్ ఇంకా సీఎం కెసిఆర్ గారే అనుకుంటున్నారు అని, పాలన చేత కాక ఇచ్చిన గ్యారంటీ లు హామీలు అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాయిఒక కేంద్ర మంత్రి గా హుందాగా ఉండాల్సింది పోయి భాద్యతగా లేకుండా తెలంగాణ సచివాలయాన్ని కూల్చేస్తమనడం ఎంత వరకు సబబు, దీని మీద కాంగ్రెస్ ప్రభుత్వం కూడ ఖండించకపోవడం బీజేపీ కాంగ్రెస్ రహస్య బంధానికి ప్రతీకగా ఉందికాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించకుండ కలిసి మీటింగులు పెట్టుకుని కాంగ్రెస్ బీజేపీ రహస్య బంధాన్ని బట్టబయలు చేసింది. బిఆర్ఎస్ టౌన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ సమావేశంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, టిఆర్ఎస్వి కో ఆర్డినేటర్ హేమంత్, మైనార్టీ అధ్యక్షులు జోహబ్ హుస్సేన్, బిసి సెల్ అధ్యక్షులు పుష్పక్ యాదవ్, యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, బిఆర్ఎస్ సోషల్ మీడియా యువజన విద్యార్థి విభాగం నుండి రఘు బంగలే, మోహన్ కుమార్,విజయకుమార్, అడ్వకేట్ రాజు సాగర్, అలీమ్,

## కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుంది

**- కాళికామాత ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు**



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 8 (నిజం న్యూస్): మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో గ్రామ దేవత కాలిక మాత పోచమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు శనివారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంచికి ఎప్పుడు ప్రకృతి న హాయం వ డు తుం ద న్న ట్లు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ అండగా నిలిచి ఏకకాలంలో రుణమాఫీ పూర్తి కావచ్చిందని అన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రజాసంక్షేమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని.. ప్రజా అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ యార్డు చైర్మన్ పల్లే పాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి,టౌన్ అధ్యక్ష్యులూ పోతులపల్లి అరుణ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, జేసిబి రాములు,రాజేశ్వర్ రెడ్డి,గొల్ల రాములు,మాజీ సర్పంచ్ మాసన్న, సాయి రెడ్డి , గుంత రమణ,యాదగిరి, సాయిలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## అమరచింత లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్08 రమేష్ రెడ్డి ఐపీఎస్, ఐజి.గారు అమరచింత లో తన సొంత నిధులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నిర్మించడం జరిగింది.ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ రమేష్ రెడ్డి గారిని తన సొంత నిధులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నిర్మించినందుకు అభినందించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు అండగా ఏనుగు సుదర్శన్ రెడ్డి వైఎస్సార్ ట్రస్ట్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, ( నిజం న్యూస్ ) ఖమ్మం జిల్లాలోని మున్నేరు నది,వాగేరు వాగు ప్రకోపానికి బలై నష్టపోయిన ప్రజలకు తన వంతు సహాయంగా గతంలో అనేక విపత్తుల సమయంలో స్పందించి ఆదుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి తన వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలోలి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది....అదే సమయంలో తిరుమలాయ పాలెం తా వా నీ ల్దా ర్, ఎం వీ ఓ ఎంపిడివోలతో కలిసి సీతారామ ప్రాజెక్టు ముంపుకు గురై పెద్ద ఎత్తున నివాసాలు,పశువులతో సహా అన్ని రకాల నష్టపోయిన చీకటిగుండెం ను సందర్శించి వ్యక్తులుగా తమ లాంటి వారు చేసే సహాయం వారి ప్రస్తుత జీవనానికి తోడ్పడుతుంది కానీ,వారి జీవన గమనం మునుపటి వలె సాగించాలి అంటే ప్రభుత్వం మాత్రమే వారి నష్టానికి తగు విధంగా పరిష్కారం చూపగలదు అని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి విషయంలో బాధితులకు పూర్తి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా కర్ణాకర్, సత్యనారాయణ రెడ్డి, వంశీ, మైపాల్ రెడ్డి, మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, అశోక్ గౌడ్, భాను యాదవ్, మహేష్, ప్రేమ్చంద్ గౌడ్, మహేష్, అరుణ్, లక్ష్మణ్, మనీష్ రెడ్డి, సరయు రెడ్డి, జాస్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకై గ్రేటర్ హైదరాబాద్ పెయింటింగ్ ఆర్టిస్టుల సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్) నారాయణగూడ ఐఎన్టీయూసీ ఆఫీస్ నందు తెలంగాణ పెయింటింగ్ ఆర్టిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా యూనియన్ కన్వీనర్ డివి రమణ అధ్యక్షులు యాకయ్య యూనియన్ నాయకులు నాగార్జు నపు రాము అల్వాల్ రెడ్డి నాగరాజు పెయింటింగ్ ఆర్టిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రతి నిరుపేద పెయింటింగ్ ఆర్టిస్ట్ కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాము మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించి మన సమస్యలను పరిష్కరించుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు

## రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (నిజం న్యూస్)రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు పొందిన నారాయణపేట మండలం కోటకొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుసునీతను బిజెపి జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పాఠశాలకు వెళ్ళి ఎచ్ ఎం.సునీతను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డు కోటకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పని చేస్తున్న ఎచ్ ఎం.సునీతకు దక్కడం గర్వంగా ఉందన్నారు.విద్యార్థులను మరింతగా తీర్చిదిద్ది మన్ననలు పొందాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకు డు కల్యాణి రమేష్,ఉపాధ్యాయులు శివరాజ్,నారాయణ, శివకుమార్ ,శంకర్ నాయక్,ప్రమీల, స్నేహాలత,తిమ్మప్ప,లక్ష్మారెడ్డి,తిరుపతి రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలి పోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీ ల బియ్యం సహాయం - పద్మ అనిల్ ముదిరాజ్



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 08 ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):తలకొండపల్లి గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన పోతుగంటి యాదయ్య, భార్య చెన్నమ్మ ఇల్లు కూలిపోయి భార్య భర్తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది.తల్లోజు ఆచారి పిలుపు మేరకు తక్షణ సహాయం కింద పద్మ అనిల్ ముదిరాజ్ తాజా మాజీ ఉప సర్పంచ్,బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ 25 కేజీ ల బియ్యం వారి కుటుంబానికి సహాయంగా అందించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.తలకొండపల్లి ఎమ్మార్వో గంగారెడ్డి కి సమాచారం అందించి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి చేరేలా చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య , యువ నాయకులు నూకం రమేష్, పద్మ గణేష్, వికాస్,నరేష్,రాజు,వెంకటేష్,మహేందర్,శేఖర్, మధు, పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- నూతనంగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, సెప్టెంబర్ 8 నిజం, న్యూస్ ప్రతినిధి:అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నూతనంగా నియమితులైన టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ నుండి పీసీసీ అధ్యక్షుడిగా నియమింపబడడం సంతోషకరమని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఒక బీసీ బిడ్డకు కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు పట్టం కట్టి అందరికీ మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం పరిచారు. కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాలకు సముచితస్థానం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో గణనాథుని తొలి పూజలు

**- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, 08 ఆగష్టు ( నిజాం చెపుతాం ) : – శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో బో రా సత్యనారాయణ ముదిరాజ్ విగ్రహ దాతగా కాలనీలో గణనాథుని ప్రతిష్టించడం జరిగింది వినాయక చవితి సందర్భంగా గణనాథునికి ఘనంగా తొలి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేతాజీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ముందుగా గణనాథుని నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి నిశ్చలమైన మనసుతో ఆ గణనాథుని నమస్కరించి సర్వజనులను సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ వినాయకుని మనస్ఫూర్తిగా కొలుస్తూ తమకున్న పనులకు గల విఘ్నాలను తొలగించమని ఆ వినాయకుని ప్రార్థించి అందరూ చల్లగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సత్యనారాయణ ముదిరాజ్, బో రా నాగమణి ముదిరాజ్, మనవడు కాసాని చార్విన్ ముదిరాజ్, బి పూజ, కిషోర్ కుమార్ కవిత ముదిరాజ్, సిహెచ్ కృష్ణ స్వప్న ముదిరాజ్, సంతోష్ సుమ ముదిరాజ్, అసోసియేషన్ సభ్యులు కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, సత్తెమ్మ, బుజ్జమ్మ, లాల్ రెడ్డి, మణికంఠ, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, సోమిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణ చారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సాయికిరణ్ యాదవ్, అశోక్, సలీం, బాలాజ్ సాగర్, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహా గణనాథుని దర్శించుకున్నారు.

## నూతన టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన కూరాకుల కృష్ణ...



గండిపేట్, సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం): నూతనంగా నియమితులైన టిపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లను కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడిన వారికి పార్టీలో పదవులు రావడం ఖాయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఓ సామాన్య వ్యక్తికి టిపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సి పి ఎస్ అంతం..మన పంతం: మాచన రఘునందన్



మహేశ్వరం, సెప్టెంబర్ 8 నిజం, న్యూస్ ప్రతినిధి: భాగస్వామ్య పింఛను పథకం ను రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరణ చేసే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టోరేషన్ యునైటెడ్ ఫ్రంట్ పునరుద్ఘాటించింది. సెప్టెంబర్ 16 న యూ పి ఎస్, ఎన్ పీ ఎస్ ల రద్దు కోరుతూ జరుప తలపెట్టిన భారీ సదస్సు కోసం ఆదివారం దేశం లో ని వివిధ రాష్ట్ర ప్రతినిధుల తో సన్నాహక జూమ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఓ పి ఆర్ యూ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ మాట్లాడుతూ.. న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు చేసే వరకు అలుపెరుగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ప్రధాని కార్యాలయం వరకు గళం వినిపించేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆయా రాష్ట్రాల ప్రతినిధులు సన్నాహక సమావేశం లో తమ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నెల 15 న కొత్త ఢిల్లీ కి వెళ్ళ నున్నట్టు రఘునందన్ తెలిపారు.

## విప్రో కంపెనీ ముందు కార్మికుడు గుండెపోటుతో వ్యక్తి మృతి

**- బోరున విలపించిన కుటుంబ సభ్యులు.**



మహేశ్వరం,సెప్టెంబర్ 8 నిజం, న్యూస్ ప్రతినిధి:విప్రో కంపెనీ ఎదుట ఒక కార్మికుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో విప్రో కంపెనీ వద్ద శనివారం జరిగింది. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బచర్లకు చెందిన పొట్టగల్ల రాజు విప్రో కంపెనీలో కాంట్రాక్టులో విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం యధావిధిగా విధుల కోసం కంపెనీ గేటు కాడికి వచ్చాడు. కంపెనీ గేటు ముందు ఉన్నట్టుండి కుప్పకూలాడు. కంపెనీ సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడని డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుని కుటుంబ సభ్యులు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ విప్రో కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీజేవైఎం, ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. కంపెనీ యాజమాన్యం ఆరు లక్షలు, దహన సంస్కారాల కోసం 50,000 ఇస్తామని ఒప్పుకోవడంతో ధర్నాను విరమించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

## ఘనంగా గణనాథునికి పూజలు...



గండిపేట్, సెప్టెంబర్ 8( నిజం చెపుతాం): వినాయక చవితి పురస్కరించుకొని గణనాథునికి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఘనంగా పూజలు నిర్వహించారు. గల్లీ గల్లీలో గణనాథుని మండపాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ డివిజన్ కన్వీనర్ జి. రామ్ చందర్, రాహుల్ అకాడమీ చైర్మన్ మహేందర్ లు లంగర్ హౌస్ లోని మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని వారు ప్రజలను కోరారు. కాగా విజయ తెలంగాణ ఉత్సవాల సమితి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుని మండపంలో ఫౌండర్ జన్న సుధాకర్, జితేందర్ రెడ్డి, మణికంఠ, నరేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

## శాంతినగర్ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8,( నిజం న్యూస్ ) ఉప్పల్ లోని శాంతినగర్ హరిజన బస్తీలో రూ.40లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణపనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదివారం పరమేశ్వర్ రెడ్డి తో కలిసి స్లాబ్ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ ,ఈగ ఆంజనేయులు ,అనిల్ కుమార్ , జనగాం రామకృష్ణ ,నాగూర్ బాషా , అన్వర్ ,ఆల్వాల్ భాస్కర్ , రేణుక ,కవిత ,హరి బాబు రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీ సీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 8 ( నిజం న్యూస్)తెలంగాణ నూతన టీ సీసీ అధ్యక్షులు గా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం రవి కుమార్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీలకు పెద్దపీట వేయడం శుభ పరిణామం పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అందర్నీ కలుపుకపోయి పార్టీ ప్రతిష్టకు పాటుపడతారని పేర్కొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి: పలుస రమేష్ గౌడ్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్08 వనపర్తి పట్టణం నందు15వ వార్డు హనుమాన్ టెకిటి కాలనీలో పలుస రమేష్ గౌడ్ అన్న ఆధ్వర్యంలో గణనాథుడు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గణేశుని మండపం ప్రతినిధుల ఆహ్వానం మేరకు గణనాథుని మండపం విచ్చేసి పూజలో పాల్గొన్న పలుస రమేష్ గౌడ్. మాజీ మున్సిపల్ వాకిటి శ్రీధర్. మరియు బండారి కృష్ణయ్య. మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గుండెటి గోపిక

వెల్గటూర్ సెప్టెంబర్ 08(నిజం చెపుతాం) వెల్గటూర్ మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మరియు వైఎస్ చైర్మన్ కొల్ల తిరుపతి కమిటీ సభ్యులు ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన తమను నియమించినందుకు ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారువారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మెరుగు మురళి, పూదారి రమేష్,రంగు తిరుపతి,జూపక ప్రవీణ్,దుబ్బ స్వామి, హరీష్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## న్యాయం చేయలంటూ.. ప్లాట్లు కోల్పోతున్న బాధితుల నిరసన



చేవెళ్ల, సెప్టెంబర్ 08 (నిజం న్యూస్) : హైదరాబాద్ – బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం లక్ష్మీ నగర్ కాలనీ బాధితులు డిమాండ్ చేశారు. 2018లో భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చినా ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని వారు వాపోయారు. ప్లాట్లు కోల్పోతున్న బాధితులంతా ఆదివారం కాలనీలో సమావేశమై నిరసన వ్యక్తం చేశారు. కొన్ని నెలలుగా అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడా పెట్టి ప్లాట్లు కొనుగోలు చేశామని, రహదారి విస్తరణలో తమ ప్లాట్లు కోల్పోతున్నందున ప్రభుత్వ పరిహారం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తమకు పరిహారం చెల్లించకుండా పనులు చేపడితే మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దయ తలచి ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్లాట్లు కోల్పోతున్న బాధితులు రాజశేఖర్ రెడ్డి, బసవరాజ్, సందీప్ కుమార్, కిరణ్, ప్రతాప్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అమృత, శ్రీదేవి, నజీర, సుల్తానా, షా ఫర్హాన్, సయ్యద్, జిశాన్, ముస్తఫా, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వృద్ధులకు వికలాంగులకు అనాధలకు అన్నదానం

### - హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ మరియు తేజ పౌండేషన్ ఎన్జీవో తేల్లూరి చిన్న ఏసు



. ఖమ్మం జిల్లా సత్తుపల్లి కాన్స్టెన్సీ (నిజం చెప్తా న్యూస్)ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బస్వాపురం గ్రామంలో అనాధలకు వికలాంగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మరియు బట్టల పంపిణీ చేస్తున్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ మరియు తేజ ఫౌండేషన్ ఎన్జీవో చిన్న యేసు గత కొన్ని సంవత్సరాల నుండి తేజ ఫౌండేషన్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నిజం పత్రిక విలేకరి చేస్తూ వృద్ధులకు అనాధలకు భోజనం కార్యక్రమంలో ఒక దృఢ సంకల్పంతో ముందుకు సాగిస్తున్న తేజ ఫౌండేషన్ ఎన్జీవో తెల్లూరి చిన్న ఏసుకు వృద్ధులు వికలాంగులు అనాధలు కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నారు ఇకనుండి రాబోయే రోజులలో రోజుకొక ఊరు చొప్పున అనాధలకు వృద్ధులకు దాతల సహాయంతో భోజనము పెట్టే విధంగా దేవుడు ఒక దృఢమైన శక్తిని ఇవ్వాలని కోరుచు ఇట్లు మీ తేజ ఫౌండేషన్ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు

## జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




భద్రాచలం సెప్టెంబర్ 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లారాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు.ఉదృతంగా ప్రవహిస్తున్నవాగులు,వంకలు,నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు.వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు మరియు పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు.

## వృద్ధాశ్రమానికి భారీ మొత్తంలో నిత్యవసర వస్తువులు, నగదు అందుచేత

### - మానవత్వం చాటిన మటన్ కొట్టు సత్తి



భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని సరోజిని వృద్ధ అశ్రమానికి,శ్రీరామ్ నగర్ కాలనీ మటన్ షాప్ అధినేత పోలవరపు సతీష్ శనివారం.25 కేజీలు చక్రా గోల్డ్ టీ పొడి, 100 కేజీల పంచదార ,150 కేజీలు సన్న బియ్యంతో పాటు 20,000/- నగదు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.మన సంపాదనలో కొంత ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలి అని అన్నారు. వృద్ధాశ్రమానికి ఏ అవసరం ఉన్న తాను చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజినమ్మ సత్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత : 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం



భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం,మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడాలని రాబోయే భావి తరాలకు ఉజ్వల భవిష్యత్ అందించాలనేదే ముఖ్య ఉద్దేశం అని 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం అధ్వర్యంలో మట్టి గణనాథుని విగ్రహాలను ఉచిత పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా 1000 మట్టి విగ్రహాలను పంచుతూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ భక్తులు పర్యావరణ పరిరక్షణకై మట్టితో తయారు చేసిన విగ్రహాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం నేతృత్వంలో ప్రత్యేకంగా మట్టితో తయారుచేసిన గణనాథుని విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకై తోడ్పడుతున్న 9ఎక్స్ప్రెస్ న్యూస్ మీడియా బృందానికి భద్రాచలం పట్టణ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సమాజ సేవ సంఘు కర్త జిందా, జర్నలిస్టులు లక్ష్మీకాంత్, రవికుమార్, తమ్మల్ల రాజేష్, పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాకాసితండాను సురక్షిత ప్రాంతానికి మార్చే ఏర్పాటు చేస్తాం

**- రాకాసితండా ప్రజలు వరద కారణంగా సర్వస్వం కోల్పోయారు**

**- కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం,ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు కానీ ప్రజలు కష్టంలో ఉంటే చూస్తూ ఊరుకోం**

**- విపత్తులు వచ్చినప్పుడే రాజకీయాలకు ప్రజలను అతీతంగా ఆదుకోవాలి**

**- రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకుడు చావా శివరామకృష్ణ**






( నిజం చెబుతాం న్యూస్ )సెప్టెంబర్8తిరుమలాయపాలెం,,తిరుమాలాయపాలెం, రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పర్యటించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు.వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైపరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కొవాలన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిన భారీ వర్షాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు వర్ష ప్రభావిత ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిని పూర్తి స్థాయిలో అందరం ఆదుకోవాలి. సామాజిక సంస్థలు కానీ ప్రభుత్వాలు కానీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్టేట్ డిజాస్టర్‌కు సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. కావాల్సినన్ని నిధులు కేంద్రం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాధికారులు నష్ట సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో తీసుకోవడం అయ్యాక ప్రజలకు కావాల్సినవి చేస్తారు.కిషన్ రెడ్డి, కేంద్రమంత్రికేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఉన్న ప్రభుత్వాలు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు, కానీ ఇలాంటి విపత్తు జరిగినప్పుడు మాత్రం వాటికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దగ్గర సహాయం ఆశిస్తుంది. దానికి కేంద్ర మంత్రులు కానీ, ఎంపీలు కానీ రాష్ట్రానికి వారు సహాయం చేయాలని కోరుతున్నాం. ఇప్పటికి వారు సహాయం చేస్తున్నారు. మనస్ఫూర్తిగా వారికి అభినందనలు. కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్?, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ. మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్ళు ఈ హారిగోసలు

### - మహాప్రభో తక్షణమే మమ్ముల ఆదుకోండి అంటున్న ఇర్విన్ రైతన్నలు..





మాడ్గుల సెప్టెంబర్ 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్మాణం పేరుతో కొంత మంది సన్న,చిన్న కారు రైతుల వ్యవసాయ భూములకు రెడ్ మార్క్ విధించడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు.ఇర్విన్ గ్రామంలో గత ఏడు సంవత్సరాల కింద ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి కొంత భూనిని సర్వే చేసి రెడ్ మార్క్ విధించడం జరిగింది.ఇందులో 500 పైగా రైతు కుటుంబాలకు సంబంధించిన దాదాపు 1243 ఎకరాల విస్తీర్ణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణం పేరుతో రెడ్ మార్క్ విధించడంతో సన్న,చిన్న కారు రైతులకు భూమి ఉన్నప్పటికీ వారి అవసరానికి అమ్ముకో వడానికి అవకాశం లేకుండా పోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రిజర్వాయర్ నిర్మాణం పేరుతో రెడ్ మార్క్ ఉన్న భూముల రైతులు కొంత మంది మృతి చెంది యేండ్లు గడుస్తున్న వారి కుటుంబాలకు విరాసత్ కాకపోవడం బాధగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూములకు రెడ్ మార్క్ ఉన్న రైతులను అటు ప్రభుత్వం ఆదు కోదాయే,ఇటు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడానికి అవకాశం లేకుండా పోయిందిఅటు అమ్మ బోతే అడివాయే ఇటు కొనబోతే కోరివాయే అనే చందంగా సన్న,చిన్న కారు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారై కొంతమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి సన్న,చిన్న కారు రైతుల వ్యవసాయ భూములకు విధించిన రెడ్ మార్కును తొలగించి ప్రజా ప్రభుత్వంలో సన్న,చిన్న కారు రైతుల కష్టాలను తీర్చాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

---

గత ఏడు సంవత్సరాలనుండి ఇర్విన్ లో రిజర్వాయర్ నిర్మాణం పేరుతో సన్న,చిన్న కారు రైతుల వ్యవసాయ భూములకు రెడ్ మార్క్ విధించడంతో వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేక భూమి కలిగిన రైతు మరణిస్తే ఇటు కుటుంబ సభ్యులకు విరాసత్ కు నోచుకోక కొంత మంది రైతులు మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నారు.ఈ విషయంపై ప్రభుత్వం చొరవ చూపి ఆ భూములకు విధించిన రెడ్ మార్కు తొలగించి రైతులను ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

---

మా భూములకు రిజర్వాయర్ నిర్మాణం పేరుతో గత ఏడేళ్ళ నుండి రెడ్ మార్క్ విధించడంతో మా పిల్లల పెళ్లిల,చదువుల ఖర్చుల కొరకు డబ్బులు లేక ఇబ్బంది పడుతు భూమి అమ్మదామంటే ఎవరు కొనరాయే ఇటు ప్రభుత్వం ఆదుకోదాయే ఆర్థిక ఇబ్బందులతో మా రైతులకు ఆత్మహత్య తప్ప వేరే మార్గం లేదని రైతు కంచుకట్ల లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## బంగారు పతకం సాధించిన వంశీని, కోచ్ జివి రామిరెడ్డిని అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే




భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 9 దేశాలతో తలపడి, ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే నెల 4 వ తేదీ నుండి 13వ తేదీ వరకు, సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీ లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ నుండి భారతదేశం తరుపున ఎంపిక అవ్వడం కూడా జరిగింది. ఈ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీని, మరియు కోచ్ జివి రామిరెడ్డిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను,ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.కాగా వచ్చే నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు 1,60,000 రూపాయలు రాను పోను ఖర్చులకు చెల్లించవలసి ఉండగా,రాష్ట్ర శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి తో భద్రాచలం ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడడం జరిగింది. శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి స్పందించి జిల్లా అసోసియేషన్ వారు మరియు స్టేట్ అసోసియేషన్ వారు వంశీని తీసుకుని సోమవారం హైదరాబాద్ రమ్మని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ) భీమవరపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అశోక్ నగర్ కాలనీ గణపతి దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు ఎస్పీ అంకిత్ కుమార్





భద్రాచలం సెప్టెంబర్ 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం డాక్టర్ ఆర్ నాగేశ్వరరావు వీధి ఆశ నగర్ కాలనీ నందు ద్వితీయ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించడం జరిగింది. భద్రాద్రి క మహారాజ్ కమిటీ వారి ఆధ్వర్యంలోలాల్బాయుగచ రాజా విగ్రహాన్ని ముంబై నుంచి భద్రాచలం కు తెప్పించడం జరిగిందిఈ విగ్రహం ముంబై మరియు భద్రాచలం మాత్రమే ఉంటుంది మరి ఎక్కడ కూడా ఇటువంటివి లాల్బాయుగచ రాజా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఇటువంటి విగ్రహం లేదు. ఈ యొక్కలాల్బాయుగచ రాజా విగ్రహం ఖరీదు రెండు లక్షలు.భద్రాద్రి కా మహారాజ్ ఆగమనం కార్యక్రమంలో భద్రచలం ఎస్పి అంకిత్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తదుపరి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొని అఖండ దీపారాధన మరియు పూజ చేశారు.అనంతరం నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.

## రోడ్డు వెయ్యండి మహాప్రభో

### - రోడ్డు లేక నానా ఇబ్బందులు పడుతున్న కొత్తగట్ట గ్రామ ప్రజలు



చర్ల సెప్టెంబర్ 7 (నిజం న్యూస్) స్వాతంత్ర్యం సిద్ధించి 77సంవత్సరాలు అవుతున్నప్పటికి తమ బతుకులు మాత్రం నేటికీ బురదలోనే మగ్గుతున్నాయని కొత్తగట్టు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...వివరాల్లోకి వెళితే చర్ల మండలం గొమ్ముగూడెం పంచాయతీ కొత్త గట్ల గ్రామానికి చెందిన గిరిజనులకు నేటికి రోడ్డు మార్గం లేదు..దీంతో ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాతల తండ్రుల నుండి ఇక్కడ నివసిస్తున్న మమ్మల్ని ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు ఎన్నికల సమయంలో మీకు రోడ్డు ఇప్పిస్తాం మంటూ కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచిన నాయకులు నేడు జాడలేకుండ పోయారని విమర్శిస్తున్నారు.ఓట్ల కోసం వచ్చే నాయకులకు బుద్ధి చెప్తామని ఆగ్రహిస్తున్నారు.. రోడ్డు మంజూరు చేయండి మహాప్రభో ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు బురదలోనే సాగుతున్నాయని కొత్త గట్ల శివారు పది కుటుంబాలు రోడ్డు లేక ఇప్పటికీ బురదలోనే నడవాల్సిన పరిస్థితి దాపురించిందని అంటున్నారు రాత్రివేళ ఆ బురదలో నుండి ఇండ్లకు పోవాలంటే భయమేస్తోంది వాపోతున్నారు.బురద నుండి విష సర్పాలు బయటపడుతున్న సందర్భాలు ఉన్నాయని అంటున్నారు.. ప్రభుత్వం అధికారులు స్పందించి రోడ్డు మంజూరు చేయాలని వేడుకుంటున్నాను

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం సెప్టెంబర్ 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుభద్రాచలం మండలం కి చెందిన విజయలక్ష్మి ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల ఇరవై నాలుగు వేల రూపాయలు (24,000రూ,,లు) చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధితలకు అందజేసారువారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, చింతాడి చిట్టిబాబు, చుక్క సుధాకర్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలిఆధ్వర్యంలో పూణేమ్ సీతకు,5,000 ఆర్థిక సహాయ, 50కేజీ ల బియ్యం



భద్రాచలం సెప్టెంబర్ 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన సోదరీమణి పూణేమ్ సీత భర్త ప్రభాకర్ ఆకస్మికంగా మరణించడం జరిగింది వారి పెద్దకర్మ రేపు పాల్వంచలో జరుగుతుంది. కావున సఖి జాతీయ మహిళా మండలి నిరుపేద,కుటుంబమైన వారికి 50 కేజీల బియ్యం,5000 వేలు ఇవ్వడం జరిగినదిభవిష్యత్తులో సోదరీమణి పూణెం సీతకు సఖీ జాతీయ మహిళా మండలి ప్రతినెల 25 కేజీల రైస్ డిక్కీ తో పాటు, నిత్యవసర వస్తువులు అందజేస్తుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారుసఖిజాతీయ మహిళా మండలి భారతదేశంతో పాటు ఇతర దేశాలలో కూడా అభివృద్ధి చెందడం చాలా సంతోషదాయకంఈ కార్యక్రమంలో నేషనల్ కో కన్వీనర్ కొలిపాక నాగమణి,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగ నాగ బత్తుల మంగాదేవి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లి సంధ్య, స్టేట్ జాయింట్ సెక్రటరీ షేక్ షాహిన్, కుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## శానిటైజేషన్ లోపించిన కొత్తూరు గ్రామపంచాయతీ పట్టించుకోని ప్రత్యేక అధికారులు

సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి గార్లపాటి సైదులు మాట్లాడుతూ ఇండ్లలోకి వరద నీరు వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్ద హరిజనవాడ ప్రజలు మండల వ్యాప్తంగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు కొత్తూరు గ్రామపంచాయతీ చివరలో ఉన్న పెద్ద హరిజన వాడ గ్రామంలో పారిశుధ్య పనులు లోపించి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నది వర్షం వస్తున్నప్పుడు వరద నీటితో కురుస్తున్న వర్షాలకు దోమలు ఈగలు వ్యాపించి ప్రజలను డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా తదితర రోగాల బారిన పడుతూ ఉన్నారు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండట్లేదు పంచాయతీ ప్రజల ఆరోగ్యాల గురించి పట్టించుకోనటువంటి పరిస్థితి ఎందుకు ఇంతటి నిర్లక్ష్యం తక్షణమే పారిశుధ్య పనులు నిర్వహించి కొత్తూరు గ్రామపంచాయతీ ప్రజల ఆరోగ్యాలు కాపాడవలసిందిగా ఆయన సంబంధిత అధికారులను కోరారు.

## నేటి ఛత్రపతి ఈ కృష్ణచైతన్య స్వామి ధర్మపరిరక్షణ కొరకు పల్లెల్లో వినాయక విగ్రహాలు పంపిణీ





భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని అనేక గ్రామాలలో డా.కృష్ణ చైతన్య స్వామి సారధ్యంలో విగ్రహాలను అందించడం జరిగినది.ఈ సందర్భంగా.చైతన్య స్వామి మాట్లాడుతూ హైందవ ధర్మానికి వినాయక చవితి ఓ పట్టుకొమ్మ వంటిదని,అనాదిగా వినాయక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని ఛత్రపతి శివాజీ, బాల గంగాధరతిలక్ వంటి మహాత్ములు ఆనాడు వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారని వారి అడుగుజాడల్లో నడుస్తూ మారుమూల పల్లెల్లో వినాయక ఉత్సవాలు జరుపుకుంటున్న చిన్న చిన్న మండపాలలో విగ్రహాలు అందిస్తూ వారికి దూపదీప నైవేద్య సామాన్లు అందించి ధర్మపరిరక్షణ లో మావంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. అలానే అనేక మండపాలలో ప్రతి సంవత్సరం కుంకుమపూజలు నిర్వహించి సుమారు ఐదు క్వింటాల్ల పులిహోర తయారు చేసి ప్రతి మండపానికి ఐదు నుండి పది కేజీల పులిహోరాను అందిస్తున్నామని అన్నారు.అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ మారు మూల పల్లెల్లో మన ధర్మం వికసించేలా తమ వంతు సహకారం అందిస్తే, మన మూలాలు పదిలంగా ఉంటాయని అన్నారు.ఒకరికొకరు పరస్పర సహకారం అందిస్తూ అన్యమత ప్రభావాన్ని అడ్డుకొని ధర్మాన్ని పట్టుకొని ఉన్న వారికి మనమందరం చేయూతనివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్

**- టి.వి.ఆర్.చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సమస్యలపై ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలను బలోపేతం చేయటమే అమరజీవి కామ్రేడ్ టీ. వి. ఆర్. చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ టీ. వి. ఆర్. చంద్రం 28వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. బి.నర్సారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన చిత్ర పటానికి మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యం. వి. యస్. నారాయణ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లడుతూ భద్రాచలం డివిజన్ లో కమునిస్ట్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రధమ శాఖ కు ఆయన సెక్రటరీ గా వున్నారని అన్నారు. భద్రాచలం డివిజన్ సిపిఎం కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి భద్రాచలం డివిజన్ సిపిఎం నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. నిజాయితీ, నిరాడంబరతకు నిలువుటెత్తు రూపం కామ్రేడ్ టీవీ ఆర్ చంద్రం అని కొనియాడారు.నాడు ఇందిరా గాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ పెట్టిన సందర్భంలో కామ్రేడ్ టీవిఆర్ చంద్ర%శీ%, కామ్రేడ్ బండారు చందర్ రావు లను కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రహస్యజీవితాన్నిగడిపారనిఅన్నారు.అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా ఉద్యమాన్ని నిర్మించే దానిలో ఆయన కీలకంగా పని చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ టి.వి.ఆర్ చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. ఇంకా పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, అన్వేష్,రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులపై డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేసిన రావినూతల గ్రామవాసి గుగులోతు మురళి



**- కరెంటు మీటర్ దరఖాస్తుపై సంతకం కావాలంటే డబ్బులు అడిగినా లైన్ ఇన్స్పెక్టర్ పై వినియోగదారున్ని తప్పుదోవ పట్టించిన ఏ ఈ పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**

బోనకల్, సెప్టెంబర్ 8. నిజం చెపుతాం:సెకండ్ క్యాటగిరి మీటర్ కోసం రావినూతలకు చెందిన గుగులోతు మురళి దరఖాస్తు చేసుకోగా లైన్ ఇన్స్పెక్టర్ ఆన్లైన్ విధానం వచ్చిన తర్వాత కరెంటు స్తంభం నుంచి 30 మీటర్ల లోపు ఉంటేనే కనెక్షన్ ఇస్తామని లేకపోతే 3000 రూపాయలు ఇస్తే దరఖాస్తు పై సంతకం పెడతానని డబ్బులు అడిగాడు నేను ఇవ్వలేనని అనడంతో ఏ ఈ తో మాట్లాడుకోండి అని చెప్పడంతో ఏఈ వద్దకు వెళ్లడంతో ఇవ్వడం కుదరదని తమ సంతకం లేకపోయినా ఆన్లైన్ చేసుకోవచ్చు అని వినియోగదారుడు అయినటువంటి మురళి ని తప్పుదోవ పట్టించారు, బోనకల్ మండల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం కు డబ్బులు అడిగినా లైన్ ఇన్స్పెక్టర్ పై, వినియోగదారుని తప్పుదోవ పట్టించిన ఏ ఈ పై దరఖాస్తు రూపంలో తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## పల్లె దవాఖానకు నూతన భవనం మంజూరు చేయాలని డిప్యూటీ సిఎంకు వినతి

**-సిపిఐ నాయకులు బొడ్డుపల్లి, కొంగర.**



బోనకల్: సెప్టెంబర్ 8. నిజం చెపుతాం :మండలంలోని ముష్టికుంట్ల పల్లెదవాఖానకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్ శాఖమాత్యులు మల్లు భట్టీవిక్రమార్కకు సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి బొడ్డుపల్లి, సిపిఐ గ్రామ నాయకులు కొంగర భాస్కరరావులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ముష్టికుంట్లలో వరదముంపుకు గురైన బిసి కాలనీవాసులను అదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భట్టీకి వినతి పత్రం అందజేశారు. 33 సంవత్సరాలుగా వైద్యసేవలందిస్తున్న పల్లె దవాఖాన భవనం నేడు శిథిలావస్థకు చేరుకుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉండడంతో దవాఖాన ఆవరణలో వర్షపు నీరు చేరుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు చెరువులోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**- పాలేరు క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, జిల్లా నాయకుడు చాలా శివరామకృష్ణ**



( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 8 పాలేరు,,తిరుమలయపాలెం గ్రామంలో గణేశుని ఉత్సవాల సందర్భంగా ఆదివారం బాబా యూత్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా యూత్ కమిటీ గ్రామ నాయకులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్, పర్వతనేని నాగులు, కొల్లిచల్లం వెంకటేశ్వర్లు, సిరిగద్దె ఉపేందర్, షేక్ సైఫుద్దీన్, నాగరాజ్ పుల్లయ్య ఎస్.కె నాగుల్ మీరా, అనిల్ రెడ్డి వెంకటేష్ రమేష్ రామ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్లు



భద్రాచలం సెప్టెంబర్ 8 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పుట్టినరోజు సందర్భంగా రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం టేకులపల్లి మండల రేషన్ డీలర్ లు కొయ్యగూడెం లోని ఎమ్మెల్యే గృహం నందు ఎమ్మెల్యే కనకయ్య తో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం డీలర్ లతో మాట్లాడుతూ డీలర్స్ అందరు కలవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో డీలర్స్ మండల అధ్యక్షులు ఎ. సంతులల్, డీలర్స్ రామ, బాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి



సెప్టెంబర్ 8(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారులకు ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వైరా నియోజకవర్గంలోని 5 మండలాలు(జూలూరు పాడు, వైరా,వైరా టౌన్,కొనిజర్ల,ఏన్కూర్,సింగరేణి )మండల అధికారులతో ఫోన్లో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అధికారులను వరద ముంపు ప్రాంతాలకు తగు చర్యలు తీసుకొవాలని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం లో ఎక్కడ ఏమైనా ఇబ్బందిగా ఉన్న తనకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు.. చెరువులు,కాలువలు,వాగులు ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న తరుణంలో లోతట్టు ప్రాంతంలో ప్రజలను పునరావాస ప్రదేశానికి తరలించలాని ఆదేశించారు.

## ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి



బోనకల్, సెప్టెంబర్ 8. నిజం చెపుతాం: సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతిని బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీస్ నందు ఆదివారం ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావుగారు పాల్గొని మాట్లాడుతూ 2000 సం"లో విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఎం ఆధ్వర్యంలో చలో హైదరాబాదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆ ఉద్యమంలో ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వం గుర్రాలతో తొక్కించి, పోలీసులతో విచక్షణారహితంగా కొట్టించారని ఉద్యమంలో సత్తెనపల్లి రామకృష్ణ మరణించారని అనేకమంది గాయాలతో శాశ్వత వికలాంగులుగా మారారని,ఆ ఉద్యమం చరిత్రలో మర్చిపోలేనిదని ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను తెలియజేశారు.అనంతరం సత్తనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు పంతు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య జాలు, మండల కమిటీసభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఏసుపోగు బాబు,మోటమర్రి శాఖ కార్యదర్శి పిక్కల సీతారాములు, ఉప్పర శ్రీను నివాళులర్పించారు

## విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తికి ఆర్థిక సహాయం



బోనకల్, సెప్టెంబర్ 8, నిజం చెపుతాం: గోవిందాపురం( ఎ) గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా గత సంవత్సరం విద్యుత్ షాక్ తో చనిపోయాడు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో నాగుల్ మేరా భార్య షేక్ షాహినా కు గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం నాగేశ్వరరావు వారి తండ్రిగారైన భాగం నాయుడు. చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా బోనకల్ మండల తహసిల్దార్ పూన్నం చందర్. ఆర్ ఐ గూగులోత్ లక్ష్మణ్. పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్. మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు. కర్నాటి రామకోటేశ్వరరావు. సమక్షంలోఅందజేసినారు.విద్యుత్ ప్రమాదంలో మరణించిన అతని కుటుంబానికి న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నీ కోరగా భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఏడీకి పరిశీలించాలని సుచించారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎ భాగం పాపారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గండమాల రాయప్ప మొదలగువారు పాల్గొన్నారు

## ఘనంగా కోరం కనకయ్య జన్మదిన వేడుకలు



టేకులపల్లి సెప్టెంబర్ 08 (నిజం చెబుతాం న్యూస్)ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు టేకులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ కట్ చేసి మాట్లాడుతూ నన్ను గౌరవించి ఈ స్థాయిలో నిలబెట్టిన నియోజకవర్గ ధన్యవాదాలు తెలియజేశారు, జన్మదిన వేడుకల్లో బంజారాలు నృత్యం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు, ఎమ్మెల్యేకు మండలంలో ఉన్న వ్యాపారవేత్తలు, ప్రముఖులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవా నాయక్, మధు రెడ్డి, సంజీవ్, మోకాల పోషాల్, మాజీ సర్పంచ్ రెడ్యా నాయక్, బోడ మంగీలాల్ నాయక్, సర్దార్ రవి, కోరం సురేందర్, గుండా నరసింహారావు, ధర్మ నాయక్, ఉండేటి ఇర్మియ , రసమళ్ళ నరసయ్య, బొడ్డు అశోక్, అజ్మీర శివ, మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏన్కూరు-పల్లిపాడు మధ్య రాకపోకలు బంద్



సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని ఏన్కూరు పల్లిపాడు తీగల బంజర వాగు మధ్య సప్టా బ్రిడ్జి పై నుండి వరద ఉదృతంగా ప్రవహించడంతో ఏనుకూరు ఎస్సై బాదావత్ రవి రాకపోకలు నిలిపివేశారు వాహనదారులు గమనించాలని ఏనుకూరు ఎస్సై కోరారు.